తీన్మార్
తెలుగు దినపత్రిక

# సాహెూరే బ్రెజిల్

ప్రపంచవ్యాప్తంగా 'పెట్టుబడి' రాకాసికి తలొగ్గి పర్యావరణాన్ని, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న పాలకులకు పూర్తి భిన్నమైన మార్గంలో బ్రెజిల్ అధ్యక్షులు, వర్కర్స్ పార్టీ నేత లూలా డ సిల్వా నడుస్తున్నారు. ప్రజల ప్రాణ రక్షణకు ప్రత్యేకించి అమాయకులైన ఆదివాసీల సంక్షేమం విషయంలో మడమ తిప్పని నేతగా లూలా ప్రఖ్యాతినొందారు. ప్రపంచ ఊపిరితిత్తులుగా భావించే అమెజాన్ అడవుల్లో అక్రమ ఖనిజ తవ్వకాలకు పాల్పడుతున్నవారిపై యుద్ధం ప్రకటించారాయన. ఇదేమీ చిన్న విషయం కాదు. అమెరికా కీలుబొమ్మ బోల్సోనారో నేతృత్వంలోని గత ప్రభుత్వం అమెజాన్ అడవుల్లో అక్రమ బంగారం తవ్వకాలకు లాకులెత్తి అక్కడి మూలవాసులైన యనోమామి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది. అక్రమ ఖనిజ తవ్వకాలను అడ్డుకునేందుకు యత్నించిన యనోమామి ప్రజలపై మైనింగ్ మాఫియా క్రూరమైన దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. భారీ స్థాయిలో అమెజాన్ అడవుల విధ్వసమూ జరిగిపోయింది. పరిసర ప్రాంతాల్లోని యురారికో ఎరా వంటి నదీ జలాలన్నీ ఖనిజ వ్యర్థాలతో కాలకూట విషంగా మారిపోయాయి. యనోమామి ప్రజలు అంతుచిక్కని వ్యాధుల బారినపడ్డారు. పోషకాహారలేమితో, నయం కాని రుగ్మతలతో ఆ ప్రాంతం నిస్తేజంగా మారింది. ఇంతటి విధ్వంసం యథేశ్చగా సాగిపోవాడానికి అక్రమ మైనర్లకు అండగా నిలిచిన అప్పటి బోల్సోనారో ప్రభుత్వమే ప్రధాన కారణం. అక్రమ మైనింగ్ కారణంగా అమెజాన్ అడవుల్లో మానవ హననం జరిగిపోతోందంటూ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘంతో సహా అనేక పర్యావరణ, పౌర హక్కుల ఏజెన్సీలు నెత్తినోరూ మొత్తుకున్నా.. దున్నపోతుపై వర్షం పడిన చందంగా బోల్సోనారో వ్యవహరించారు. పోర్చుగీసులో గ్యారిపేయిరస్‌గా పిలుచుకునే అక్రమ బంగారు ఖనిజ తవ్వకందార్లు 1970, 80లలోనే యనోమామి భూముల్లోకి చొరబడి ఖనిజ తవ్వకాలను యథేచ్ఛగా సాగించారు. ఆ తర్వాత 1990లలో యనోమామి ప్రజల భూభాగాన్ని 96 లక్షల హెక్టార్లకు కుదించి మైనింగ్ నుంచి ఆ ప్రాంతాన్ని మినహాయించారు. లక్షలాది మంది అక్రమ ఖనిజ తవ్వకం దార్లను యనోమామి భూభాగం నుంచి వెళ్లగొట్టారు. 2018 ఎన్నికల్లో పచ్చి మితవాద నాయకుడు బోల్సోనారో అధ్యక్షుడవ్వడంతో అక్రమార్కులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. కుదించిన యనోమామి భూభాగంలోనూ ఖనిజ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోయాయి. అత్యంత విలువైన ఖనిజ సంపదను మూలవాసులకు ఎలా వదిలేస్తామంటూ? బోల్సోనారో నిర్లజ్జగా ప్రకటించారు. దీంతో అమెజాన్ అడవుల్లో మారణహెూమం సాగింది. 'ఆదివాసీల నెత్తుటి రుచి మరిగిన ప్రభుత్వం'గా యనోమామి ప్రజలు బోల్సోనారో సర్కార్‌పై పోరు సల్పారు. వారికి లూలా డ సిల్వా అండగా నిలిచారు. పాశ్చాత్య దేశాల కుట్రలతో అక్రమ కేసుల్లో జైలు పాలైన లూలా గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అద్భుత విజయం సాధించారు. ఈ ఏడాది జనవరి 1న బాధ్యతలు చేపట్టినదే తడవుగా ప్రజా సంక్షేమాలు ఒక వైపు కొనసాగిస్తూనే సహజ వనరులను, పరిశ్రమలను జాతీయం చేస్తూ సాహెూరే బ్రెజిల్ అంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ తర్వాత 1990లలో యనోమామి ప్రజల భూభాగాన్ని 96 లక్షల హెక్టార్లకు కుదించి మైనింగ్ నుంచి ఆ ప్రాంతాన్ని మినహాయించారు. లక్షలాది మంది అక్రమ ఖనిజ తవ్వకం దార్లను యనోమామి భూభాగం నుంచి వెళ్లగొట్టారు. 2018 ఎన్నికల్లో పచ్చి మితవాద నాయకుడు బోల్సోనారో అధ్యక్షుడవ్వడంతో అక్రమార్కులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. కుదించిన యనోమామి భూభాగంలోనూ ఖనిజ తవ్వకాలు యధేచ్ఛగా సాగిపోయాయి. అత్యంత విలువైన ఖనిజ సంపదను మూలవాసులకు ఎలా వదిలేస్తామంటూ? బోల్సోనారో నిర్లజ్జగా ప్రకటించారు. దీంతో అమెజాన్ అడవుల్లో మారణహెూమం సాగింది.బోల్సోనారో వినాశకర విధానాలన్నిటినీ క్రమంగా రద్దు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నారు. పెట్టుబడి మత్తులో జోగుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ భజన చేస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలకు వామపక్ష ప్రత్యామ్నాయ దీపస్తంభంగా నిలుస్తున్నారు. 'అక్రమ మైనింగ్ పరిసమాప్తి అయ్యేదాక విశ్రమించ'బోమన్న నినాదంతో సమరభేరీ మోగించి పర్యావరణ పరిరక్షణ పట్ల, ఆదివాసీ ప్రజల పట్ల వామపక్షాలకున్న నిబద్ధతను చాటి చెప్పారు.పర్యావరణ పరిరక్షణ గురించి ప్రపంచ మానవాళికి ఒకవైపు నీతులు చెబుతూ ఇంకోవైపు నుంచి గోతులు తవ్వుతున్న అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు బ్రెజిల్ చేపట్టిన ఆపరేషన్ ఒక గుణపాఠం. హిండెన్‌బర్గ్ నివేదికతో కలుగులోపడిన ఎలుకలా గిలగిలకొట్టుకుంటున్న గౌతమ్ అదానీ లాంటి కార్పొరేట్ పెద్దలకు కోస్తా తీరాన్ని, ఏజెన్సీ ప్రాంతాన్ని ఇంధన, ఖనిజ తవ్వకాల కోసం కారుచౌకగా దోచిపెడుతున్న కేంద్రంలోని మోడీ సర్కార్ కానీ, ఇటు వేలాది ఎకరాలను అప్పనంగా కట్టబెడుతున్న రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కానీ బ్రెజిల్ వామపక్ష ప్రభుత్వ సాహసోపేత చర్యల నుంచి నేర్చాల్సిన పాఠాలు చాలానే వున్నాయి. పర్యావరణహితం కోసం, ఆదివాసీల మనుగడ కోసం బ్రెజిల్ సాగిస్తున్న పోరాటాన్ని మనసారా అభినందిద్దాం.

# నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో గడపగడప ప్రచారం

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి మరియు కార్యకర్తలు**



నేరేడుచర్ల, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మూడోసారి కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు మరియు హుజూర్నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి పలు గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కొరకు నేరేడుచర్ల మండలం, గరిడేపల్లి మండలాల్లో నేరేడుచర్ల టౌన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మరియు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మరియు ఇన్చార్జి మరియు బూతు నెంబర్లు మహిళా నాయకులు కెసిఆర్ చేసిన పథకాలను సంక్షేమంగా మూడోసారి అధికారం వచ్చిన తర్వాత చేసే పనులను వివరిస్తూ ప్రజల్లో బిఆర్ఎస్ నాయకులు ఉల్లాసంగా మూడోసారి అధికారం రావటం ఖాయమంటున్నారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల మండల మరియు టౌన్ బిఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, పొనుగోడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# కూసుమంచిలో ముమ్మరంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచారం







పాలేరు ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ ప్రచారం ముమ్మరం చేసింది. గురువారం కూసుమంచి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బాగంగా గడపగడపకు, ప్రతి వ్యాపార సముదాయాలలో కూడా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, సర్పంచ్ చెన్న మోహన్, సీనియర్ నాయకుడు ఎండీ హాఫీజుద్దిన్, సోషల్ మీడియా వారియర్ ఎండీ రఫీ, గుండా దామోదర్ రెడ్డి, అర్వపల్లి మల్లికార్జున్,ఎండీ కలిం, మహిళా నాయకురాలు వినోద, కొత్తూరు కిషోర్, అర్వపల్లి జనార్ధన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం మూడవసారి అధికారం ఖాయం

**- ఎమ్మెల్యే సైదిరెడ్డి**





నేరేడుచర్ల, అక్టోబర్ 16(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల గరిడేపల్లి మండలాల్లో పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ మరియు రెండవసారి సైదిరెడ్డి గెలుపుకు ప్రచారంలో దూసుకు వెళు న్న సైదిరెడ్డి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరియు కెసిఆర్ సైదిరెడ్డి గెలుపుకి బి ఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం మహిళా నాయకులు నేరేడుచర్ల టౌన్ లో మరియు పొనుగోడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ మూడవసారి అధికారం వచ్చిన తర్వాత పనులను ప్రజలకు వివరిస్తున్న ఇట్టి కార్యక్రమానికి నేరేడుచర్ల గరిడేపల్లి మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు, వార్డు, బూత్ కమిటీ సభ్యులు, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

# జవహర్ నగర్ లో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు

**- ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం**
**- మంత్రి మల్లారెడ్డి కబ్జాలు దారుణం**
**-తెలంగాణ సమాజం సిగ్గు పడుతుందని ఎద్దేవా**





మేడ్చల్, జవహర్ నగర్, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మంత్రి మల్లారెడ్డి పై ధ్వజమెత్తారు. కెసిఆర్ ఒక నియంతల రాష్ట్రాన్ని దోచుకుంటే మల్లారెడ్డి భూముల కబ్జాల తోని, వైద్యం పేరుతోనే, కాలేజీల ఫీజులతోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను రక్తం తాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు ధ్వజమెత్తారు. గురువారం ఈ మేరకు జవహర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు.
ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ప్రధాన సమస్య డంపింగ్ యార్డ్ అని జీవో 58 59 పేరుతో కెసిఆర్ ప్రభుత్వం దోచుకుంటుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు, ప్రతి మహిళకు రూ. 2500 తోపాటు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు, 58,59 జీవోలను సరళతరం చేసి ఇక్కడి ప్రజలకు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అహంకారంగా వ్యవహరిస్తున్న మంత్రి మల్లారెడ్డి ని గద్దెదింపి తోటకూర వజ్రేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మేడ్చల్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారిక, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, అనిల్ కుమార్ ముదిరాజ్, సదానందం, కాగిత రాజు, అనంతలక్ష్మి, భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చెరువులు, రోడ్లపై ఆగని ఆక్రమణలు

కొల్లాపూర్ : జిల్లాలోని నాలుగు పురపాలిక పరిధిలో రోడ్లపై ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. సాగునీరు, మత్స్యకారులకు చేపలవేటకు ఉపయోగపడే చెరువులు సైతం ఆక్రమణకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి, సోమశిల వంతెన నిర్మాణాల ప్రచారంతో కొల్లాపూర్ పురపాలిక పరిధిలో ఆక్రమణలకు తెర లేపారు. ప్రధాన రోడ్లపైనే డబ్బాలు, తాత్కాలికంగా కట్టడాలు చేపడుతున్నారు. పట్టణానికి సమీపంలోని చెరువుల్లోని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారు. దీంతో నిత్యం ప్రజలు అవస్థల పాలవుతున్నారు. కొల్లాపూర్ పట్టణంలో వీధి వ్యాపారుల కోసం తాత్కాలికంగా షెడ్ల నిర్మాణానికి రూ. 9 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణాలు చేపట్టడం లేదు. దీంతో చాలామంది వ్యాపారులు రోడ్లపక్కన సైడ్‌కాల్వలపై డబ్బాలు, తాత్కాలికంగా కట్టడాలు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. పట్టణంలోని 20వ వార్డులో సోమశిలకు వెళ్లే రోడ్డుమార్గంలో రహదారిపై డబ్బా వేశారు. తొలగించడానికి వెళ్లిన పురపాలిక అధికారులకు రాజకీయనేతల అడ్డంకితో ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితి పట్టణంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు చేసుకొని బహిరంగంగా డబ్బాలు వేస్తున్నారు. ద్విచక్రవాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి పురపాలిక పరిధిలో ఆయా పట్టణాల్లోని ప్రధాన వీధుల్లో రోడ్లపక్కన డబ్బాలు వేయడంతో రాకపోకల సమస్య ఏర్పడుతోంది. కొల్లాపూర్ పురపాలిక పరిధిలో మత్స్య సహకార సంఘం సభ్యులు చేపలవేటతో ఉపాధి పొందే చెరువుల్లో ప్రభుత్వస్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి.

# ఐక్యతతో బీసీల సమస్యలు పరిష్కారం



ఆదిలాబాద్ : బీసీల సమస్యల పరిష్కారానికి కులస్థులు ఐక్యతతో ముందుకు వెళ్తామని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని బీసీ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం బీసీ సంఘం పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా నర్సాగౌడ్, కోశాధికారిగా అంజన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మేకల అశోక్‌తోపాటు మరో 10 మందిని ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శిగా ఎర్రం రమణ మరో 10 మంది, కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్ మరో 10 మందిని ఎంపిక చేశారు. సంఘం కన్వీనర్‌గా మంచికట్ల ఆశమ్మ, అధికార ప్రతినిధిగా కాసర్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ధామక రవీందర్, ముఖ్య సలహాదారులుగా కాటగిరి రవీందర్ యాదవ్ ఎంపికైనట్లు తెలిపారు. గౌరవ సలహాదారులుగా నవనందుల నర్సయ్యతోపాటు మరో 9 మంది, ఆడిట్ సభ్యులుగా 6 గురిని, కార్యనిర్వాహక సభ్యులుగా 14 మందిని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో 34 కులాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# తుది దశకు పోలీస్ నివాస సముదాయం



మెదక్:పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ పనులు తుదిదశకు చేరాయి. సిబ్బందికి వసతి లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్నారు. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించాక పోలీసు సిబ్బంది సంఖ్య పెరిగింది. దీంతో వారికి నివాస సదుపాయం కల్పించేందుకు స్థానిక గ్రామీణ ఠాణా పక్కన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేశారు. 2017 ఫిబ్రవరి 2న అప్పటి హెూంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మెదక్ పట్టణ, గ్రామీణ ఠాణా సిబ్బంది క్వార్టర్స్ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5.25 కోట్ల చొప్పున నిధులు కేటాయించారు. వీటి విడుదలలో జాప్యం కారణంగా నిర్మాణానికి ఆరేళ్లు పట్టింది. నాలుగు బ్లాక్‌లతో రెండు సముదాయాలు నిర్మిస్తున్నారు. 48 మంది సిబ్బంది, ఇద్దరు ఎస్ఐలు నివాసం ఉండవచ్చు. ఈ క్వార్టర్స్ ఎదురుగానే జిల్లా పోలీసు కార్యాలయాన్ని నిర్మాణం సాగుతోంది.

# దృష్టి లోపం.. చిన్నారులకు శాపం



సంగారెడ్డి :చిన్నారుల్లోనూ నేత్ర సమస్యలు వెలుగు చూస్తున్నాయి. పౌష్టికాహార లోపం, ఎక్కువ సమయం టీవీలు, చరవాణులు చూడటంతో వారు దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్నారని పరీక్షల్లో తేలింది. ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రీయ బాల స్వస్తీయ కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బడిలో బ్లాక్ బోర్డుపై అక్షరాలు సరిగా కనిపించక పలువురు బాలలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు తెలిపారు. ప్రతి 100 మంది విద్యార్థుల్లో కనీసం 10-15 మంది ఇలాంటి వారు ఉంటున్నారన్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా ఉండక పోవడం, పోషకాహారం లోపం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీరికీ కంటి వెలుగు కార్యక్రమంలో అవకాశం కలిపిస్తే మేలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది జులై 2020 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు ఆర్‌బీఎస్‌కే అమలులో భాగంగా వైద్య బృందాలు ఆరోగ్య పరీక్షలు చేపట్టాయి. తొమ్మిది మంది వైద్యులతోపాటు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఆయా బృందాల్లో ఉన్నారు. 2,796 పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 2,10,500 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించారు.

# డిజిటల్ లావాదేవీలతో మేలు

పాలమూరు : సురక్షిత ద్రవ్య వినియోగమే మేలని, దానివల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి సుధాకర్ పేర్కొన్నారు.మహబూబ్‌నగర్‌లో ద్రవ్య అక్షర వారోత్సవాలు నిర్వహించారు. ఏటా ఫిబ్రవరిలో ఆర్‌బీఐ ద్వారా ద్రవ్య అక్షర వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు డిజిటల్ కరెన్సీ ప్రాధాన్యతను వివరిస్తారు. అందులో భాగంగానే ప్రజలను చైతన్యం చేయడానికి అగ్నిమాపక శాఖ, ఎస్‌బీఐ, ఎన్జీవోలు, విద్యా సంస్థలు 2 కి.మీ. మారథాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆర్‌బీఐ 'సావధాన క్రమశిక్షణ ద్రవ్య వినియోగమే మీరు ప్రధాన రక్షా' అనే సందేశాన్ని ఇచ్చిందన్నారు.
డబ్బులు నేరుగా చలామణి చేసే దాని కంటే డిజిటలైజేషన్ ద్వారా వినియోగిం చుకోవాలని సూచించారు. ప్రజలంతా డిజిటలీకరణ వైపు మరలాలని పేర్కొన్నారు. డిజిటల్ ద్రవ్య చలామణి అని వేళల్లో అనుకూలంగా, భద్రతగా కూడా ఉంటుందన్నారు.
ప్రజలు, ఉద్యోగులు, వినియోగదారులు, అన్ని వర్గాల ప్రజలు డిజిటల్ లావాదేవీలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు ధర్మ, మల్లికార్జున్, పద్మయ్య, విద్యా సంస్థల ప్రతినిధులు విజయ్‌కుమార్, లక్ష్మీనారాయణ, బ్యాంకు అధికారులు, ఎన్జీవోలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే ఆలేరు సమస్యలన్నీ పరిష్కారం

**- పడాల శ్రీనివాస్**
**- గ్రామాల్లో పడాలకు ఘన స్వాగతం**







రాజపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): ఇప్పటి వరకు ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యేలు శాశ్వత సమస్యల పరిష్కారం చేపట్టలేదని, ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజపేట మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. నమిలలో ప్రారంభించి రాజపేట, నర్సాపురం, రేణిగుంట, బేగంపేట, చల్లూరు, రఘునాథపురం, కాల్వపల్లి, బసంతాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి ఆయన ప్రజల నిర్దేశించి మాట్లాడారు. తనని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలు చేయిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరుతోపాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన అంతమొందాలన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు గెలిచిన ఎమ్మెల్యేలు కళాశాల మంజూరీ చేయకపోవడంతో ప్రైవేట్ కాలేజీలను ఏర్పాటు చేసిన పడాల శ్రీనివాస్ విద్యను అందించాడని గుర్తు చేశారు. ఆలేరులో కాంగ్రెస్ గెలిచినా టిఆర్ఎస్ గెలిచినా ఒకటేనని, ఒకవేళ కాంగ్రెస్ గెలిచినట్లయితే టిఆర్ఎస్ కు అమ్ముడుపోతాడని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా రాజపేట యాదగిరిగుట్ట రోడ్డు దుస్థితి తెలియజేసి రోడ్డు ఏర్పాటుకు పోరాటం చేసిన బిజెపి నాయకులు కోయ మధు ను సందర్భంగా సన్మానించారు. ప్రైవేట్ కాలేజీ అమ్మాయి మాట్లాడుతూ రాజపేటలో ప్రైవేట్ కళాశాల ఏర్పాటు చేసిన పడాల శ్రీనివాస్ వేల మందికి విద్యనందించాడని విద్యార్థుల కుటుంబాలు కమలం పువ్వుకు ఓటు వేయాలని రుణం తీర్చుకోవాలి అన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి నివాళులర్పించారు. రాజపేట లో ఈ సందర్భంగా డప్పు చప్పులతో స్వాగతం పలికి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో ఆయా గ్రామాలు హెూరెత్తాయి. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, రాజపేట పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, నమిల సర్పంచ్ మమత, రేణిగుంట ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, చల్లూరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, జిల్లా మహిళా శాఖ కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర, కాసోజు సంపత్, కుమ్మరి లక్ష్మణ్, ఎర్రగోకుల వినోద్, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే రాజు, కొన్నె విజయ్, జడల శేఖర్ గవ్వల, గవ్వల సిద్దేశ్వర్, జన్నె సిద్ధులు తదితరులున్నారు. బిజెపి పర్యటన విజయవంతం కావడం తో బిజెపి శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

# డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం


**- బిజెపికి ఓటువేస్తే ఆలేరు సమస్యలన్నీ పరిష్కారం**
**- బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటే**
**- బిజెపి ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్**
**- రాజపేట మండలంలో మాజీ ఎంపీ బూర తో కలిసి విస్తృత ప్రచారం**





రాజపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): ఇప్పటివరకు ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యేలు శాశ్వత సమస్యల పరిష్కారం చేపట్టలేదని, ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజపేట మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. నమిలలో ప్రారంభించి రాజపేట, నర్సాపురం, రేణిగుంట, బేగంపేట, చల్లూరు, రఘునాథపురం, కాల్వపల్లి, బసంతాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి ఆయన ప్రజల నిర్దేశించి మాట్లాడారు. తనని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలు చేయిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరుతోపాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన అంతమొందాలన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు గెలిచిన ఎమ్మెల్యేలు కళాశాల మంజూరీ చేయకపోవడంతో ప్రైవేట్ కాలేజీలను ఏర్పాటు చేసిన పడాల శ్రీనివాస్ విద్యను అందించాడని గుర్తు చేశారు. ఆలేరులో కాంగ్రెస్ గెలిచినా బీఆర్ఎస్ గెలిచినా ఒకటేనని, ఒకవేళ కాంగ్రెస్ గెలిచినట్లయితే బీఆర్ఎస్ కు అమ్ముడుపోతాడని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా రాజపేట యాదగిరిగుట్ట రోడ్డు దుస్థితి తెలియజేసి రోడ్డు ఏర్పాటుకు పోరాటం చేసిన బిజెపి నాయకులు కోయ మధు ను సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయతి బాల్ రెడ్డి, నెమిల సర్పంచ్ మమతా రమేష్, రేణికుంట ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, చల్లూరు ఉపసర్పంచ్ శ్రీనివాస్, బుల్లెట్ మాధురి చంద్ర, కుమ్మరి లక్ష్మణ్ మరియు బిజెపి అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపేటలో బిఆర్ఎస్ ముమ్మర ఇంటింటి ప్రచారం



రాజాపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, మహిళా నాయకురాలు ఆడెపు రమాదేవి, మంచాల వీరేశం, మండల ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, గుర్రం నర్సిములు, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జాశ్వంత్, గొంగిడి యువసేన అధ్యక్షులు బిళ్ళకుదురు, రాజు, తదితరులున్నారు.

# ఉద్యోగాలు ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమే నిరుద్యోగ జేఏసీ లక్ష్యం

**- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి**
**- సూర్యాపేట జిల్లా నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులుగా చింత వెంకన్న**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమి లక్ష్యంగా నిరుద్యోగ జేఏసీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు చింత వెంకన్న అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద సూర్యాపేట జిల్లా నిరుద్యోగ జేఏసీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులను ఏకతాటిపైకి తెచ్చేలా నిరుద్యోగ జేఏసీ పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటుందని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తు కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు. ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమి లక్ష్యంగా ప్రతి నిరుద్యోగి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు శ్రీకాంత్, సతీష్,గంగు,హేమంత్,శ్రావణి, ప్రియాంక,సన తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలు పై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డ కౌన్సిలర్

**- మాలదార స్వాములపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌన్సిలర్**
**- మున్సిపల్ కార్మికులను దుర్భాషలాడిన పట్టించుకోని మున్సిపల్ కమిషనర్**








సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులపై బిఆర్ఎస్ పార్టీ 40 వ వార్డు కౌన్సిలర్ వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డాడు. గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు బాధితురాలు పిడమర్తి రేణుక నిరసన తెలిపి మాట్లాడారు. ఈనెల 14వ తేదీన జిల్లా కేంద్రం 40 వ వార్డులో విధుల్లో భాగంగా చెత్త సేకరిస్తుండగా ఆటో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అడ్డుగా వచ్చి చెత్త బండిని తీయమనగా వెనుక సందులో నుండి వెళ్ళండి అని ఆమె తెలుపగా వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డాడు అని ఆమె తెలిపింది. ఇదే విషయమై 40 వార్డు కౌన్సిలర్ తాహీర్ పాషా దళిత మహిళ అని చూడకుండా కార్మికురాలని పిలిచి కులం పేరుతో దూషించి కులం పేరుతో నానా దుర్భాషలాడి పక్కనే ఉన్న చెత్త సేకరణ ట్రాక్టర్ డ్రైవర్ ను సైతం దుర్భాషలాడాడని తెలిపారు. అదేవిధంగా ఇదే వార్డులో పదిమంది పారిశుద్ధ కార్మికురాలను సెలవులు పెడుతున్నారు అనే చిన్న కారణంతో విధుల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెల్లగా మున్సిపల్ కమిషనర్ సంతకం పెట్టించుకుని రావాలని ఆ తర్వాతనే కేసు చేస్తామని పోలీసులు చెప్తున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పోలీసులు ఉన్నారు అనే భరోసా ప్రజలకు ఉండేది.కానీ ఇప్పుడు పోలీస్ అధికారులు ప్రజలకు భరోసా కల్పించే విధంగా లేరని తెలిపారు. ఇది ఎక్కడి న్యాయం ఒక మహిళను కులం పేరుతో దుర్భాషలాడారని ఫిర్యాదు చెయ్యడం కొరకు పోలీస్ స్టేషన్ కు వస్తే అధికారులు పట్టించుకోకుండా కమిషనర్ సంతకం పెట్టించుకోని రమ్మని చెప్పడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు.వెంటనే మేము ఇచ్చిన ఫిర్యాదును తీసుకొని వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

**మాల వేసుకున్న దుర్భాషలాడడం ఆపని కౌన్సిలర్..**

పవిత్ర మాసం సందర్భంగా మాల వేసుకుని నిష్టగా ఉన్న స్వామిని వార్డు కౌన్సిలర్ తాహీర్ పాషా వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డాడు అని బాధితుడు జిల్లా జానీ ఆవేదన వ్యక్తం చేశాడు.కనీసం అక్కడ ఏం జరిగిందో కూడా విషయం అడగకుండా మాపై ఆగ్రహం వ్యక్తం చేశాడని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. కౌన్సిలర్ దుర్భాషలాడాడని తెలియజేసేందుకు కమిషనర్ వద్దకు మున్సిపల్ దళిత కార్మికురాలు వెళ్ళగా కమిషనర్ కూడా దౌర్జన్యంగా ఏమీ వినకుండా ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ బయటకి పంపించారు.

# టేకుమట్ల నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

**- అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే**
**- ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



సూర్యాపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎలగబోయిన మధు ఆధ్వర్యంలో పార్టీ చేరికల సందర్భంగా మాట్లడుతూ టేకుమట్ల గ్రామం నుంచి 30 కుటుంబాలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఎన్నికలలో అధికార పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా పనిచేసుకొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సంక్షేమ పథకాలే నిదర్శనమని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పసుపుల మల్లయ్య, ఎలుగురి వీరయ్య గౌడ్, శేఖర్, చిన్న మల్లయ్య, హుస్సేన్, సత్యం, బాలరాజు, నగేష్, శ్రీను, పాపయ్య, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పార్టీ ప్రజాపంథా ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి

**- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్త పల్లి శివకుమార్**




సూర్యాపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మా పార్టీ తరపున కామ్రేడ్ కొత్తపల్లి రేణుక ను నిలబెట్టామని కావున ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. గురువారం విక్రమ్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు, నేటి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేదు సూర్యాపేటలో ఉన్న ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, వక్ భూములను కొందరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉండి ఆక్రమించుకొని రౌడీయిజం గుండా ఇజం చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి దనార్ధనే ధ్యేయంగా అధికారుల అండదండతోటి పేదల భూములను కూడా కబ్జా చేసి అధికార బలంతో వారి అరాచకానికి అంతులేకుండా పోయింది అలాంటి భూకబ్జాదారుల్ని అవినీతి అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడే వారిని ఎదుర్కొని పోరాడి ప్రజల తరఫున నిలబడే పార్టీ ప్రజపంథా అని అన్నారు. మా పార్టీ గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసి ప్రజాపాలన కొనసాగిస్తుందని కుల మతాలు లేని సమాజం కోసం పోరాడుతూ సమ సమాజ స్థాపన కోసం పోరాదుతున్న పార్టీ మా పార్టీ అని తెలిపారు. అందుకని దోపిడీ లేని పాలన కావాలంటే మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్, డాక్టర్స్, కార్మికులు, రైతులు, శ్రామికులు, ప్రతి ఒక్కరు మా పార్టీ అభ్యర్థి కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, లక్ష్మన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రామోజీ, జయం, పి ఓ డబ్ల్యు కోశాధికారి జయమ్మ , ప్రదీప్ రెడ్డి, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఆలేరు గౌడ ఆత్మీయ సమ్మేళనం

**- విజయవంతం చేయాలని పిలుపు**



యాదగిరిగుట్ట నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): నేడు ఆలేరులో దొంతిరి సోమిరెడ్డి గార్డన్ లో జరిగే గౌడ కుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారము యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయములో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ ఆత్మీయ సమ్మేళనానికి రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు 3 మండలాల నుండి గౌడన్నలు అధిక సంఖ్యలో హాజరై గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగ ఆలేరు బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపిపి గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మునిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, ఆరె యాదగిరి గౌడ్, మూటకొండూరు వైస్ ఎంపిపి ఇల్లెందు మల్లేష్ గౌడ్, పుట్ట మల్లేష్ గౌడ్, గనగాని శంకర్ గౌడ్, పాండవుల లక్ష్మణ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్ గౌడ్, పాండవుల భాస్కర్, కొనగాని వెంకటెష్, గడ్డమీది హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులను మభ్యపెడుతున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**– మాజీ సర్పంచ్ బూరుగు రమేష్ గౌడ్**



రాజాపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): ఎన్నో రకాలుగా గీతా కార్మికులను ఆదుకుంటామని చెప్పి మభ్యపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి గీతా కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని గీత కార్మిక సంఘం నాయకుడు మాజీ సర్పంచ్ బూరుగు రమేష్ అన్నారు. గురువారం మండలం లోని కుర్రారం గ్రామంలో గీత కార్మికుల ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు మోపెడు బండ్లు ఇస్తానని బిఆర్ఎస్ ప్రభుత్వంలో సేఫ్టీ మోకులు ఇస్తామన్నారు. మునుగోడు బై ఎన్నికల్లో కేటీఆర్ అధ్యక్షతన గౌడ సోదరులను సమావేశపరిచి ఇన్సూరెన్స్ గతంలో హామీలు ఇస్తానని ప్రగాలు పలికి నేటి వరకు అమలు చేయలేదు. ఇప్పుడు బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే రూపంలో మరో మోసానికి తెరలేపాలని గౌడ కార్మిక వ్యతిరేకులకు నేడు గౌడ ఆత్మీయ పేరుతో మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇంకెన్ని రోజులు ఈ దొంగ నాటకాలు. ఇలాంటి నాయకులు మన గౌడ చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న వారసులుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఇలాంటి నాయకులకు వత్తాసు పలకడం మానివేయాలని ఇతర కులస్తుల లాగా వారికి తగిన బుద్ధి చెప్పాలని గౌడ కులస్తులకు సూచించారు. రేపటి కార్యక్రమానికి బహిష్కరిస్తున్నామని మిగతా గౌడ కులస్తులందరూ సమావేశాన్ని బహిష్కరించి వారికి తగిన బుద్ధి చెప్పాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్ పాండవుల ప్రభాకర్ గౌడ్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ పాండవుల బసవరాజ్ గౌడ్, బూరుగు యాదగిరి గౌడ్, శ్రీనివాసులు గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ముఖ్యనాయకుల సమావేశం

**– బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికే ముదిరాజుల మద్దతు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ముదిరాజులను గుర్తించింది కేసీఆర్ ప్రభుత్వమే అని ముదిరాజ్ బిడ్డను రాజ్యాసభ స్థానం ఇంచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ముదిరాజుల సంగం నాయకులు అన్నారు. ఇబ్రహీంపట్నంలో ముదిరాజుల సంగం ముఖ్యనాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముధిరాజుల సంగం నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజులను పట్టించుకోలేదు అని తెలంగాణలో 60లక్షల మంది ముదిరాజులు కేసీఆర్ కే మద్దతు ఉంధని, కేసీఆర్ ను మూడో సారి ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఏమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటం అన్నారు. శేరిగూడ సమీపంలో 5 ఎకరాల్లో రెండు కోట్లతో చేపల మార్కెట్ కోసం రెండు కోట్ల రూపాయలు కృషి చేసింది ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమైంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు యాదయ్య, బుట్టి రాములు, చింతకింది చక్రపాణి, జెర్కొని రాజు, ముదిరాజు, హనుమంతు, చక్రపాణి, వేణుగోపాల్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించుకుందాం

**– ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగురవేద్దాం**

**– మంచాల మండల అధ్యక్షులు గోవర్ధన చారి**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని నోముల, లింగంపల్లి, మంచాల చిత్తాపూర్, తాళ్లపల్లిగూడ, తిప్పాయిగూడ, పి సి తాండ, బండలేమూర్, చెన్నారెడ్డిగూడ, ఆరుట్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోముల దయానంద్ గౌడ్ మట్లాడుతూ కాంగ్రెస్ పాలన రౌడి రాజ్యమని, కర్ఫ్యూల రాజ్యమని, కాంగ్రెస్ కి ఓటువేస్తే భయాందోళనలతో బతకాల్సివస్తుందని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని స్థానిక గ్రామాల ప్రజలే తిరగబడి తరిమికొడుతున్నారని అన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చిందని బీఆరెస్ అక్రమాలను అర్థం చేసుకున్నారని, ప్రజలే బీఆరెస్ పార్టీకి చరమ గీతం పాడుతారని అన్నారు. అనంతరం బిజెపి మంచాల మండలాధ్యక్షులు గోవర్ధన చారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నోముల దయానంద్ గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తెరాస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కనీసం అర్హులైన వారికి పెన్షన్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చామని ఈసారి బిజెపికి అవకాశం ఇద్దామని విజ్ఞప్తి చేశారు. మండల ఇంచార్జ్ పండాల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ బిఆరెస్ పార్టీ ఈ ఎన్నికల తర్వాత తట్టా బుట్ట సర్దుకోవాల్సిందేనని, కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం చెరువులో ముంచేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా మాజీ అధ్యక్షులు పోరెడ్డి నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దన్నె బాషయ్య, అసెంబ్లీ కన్వీనర్ యాదగిరి రెడ్డి, భువనగిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ నారాయణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, తిప్పాయిగూడెం సర్పంచ్ శివరాల పాండు, నారెడ్డి నర్సింహా రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రమేష్, ఎస్సి మోర్చా అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు బండి రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, శ్రీశైలం, బిక్షపతి, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల బాలుడి పై వీధి కుక్కల దాడి

**– యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి లో ఘటన**

యాదగిరిగుట్ట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): పసిప్రాయం అంటే సరదా ఇక ఇంటి నుంచి బయటకు వస్తే చిన్నపిల్లలకు ఉండే సంతోషమే వేరు, స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి మించిన ఆనందం వారి మొహంలో ఎప్పుడు కనపడదు, ఆ మొహంపై చిరునవ్వు తప్ప మనసులో ఈసుమంతా కలమాశం లేని పసివయసులో అభం శుభం తెలియని మూడేళ్ల బాలుడిని వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. ఆ బాలుడు గాయపడి విలవిలలాడిపోయాడు. ఈ హృదయ విదారక ఘటన యాదగిరిగుట్ట మండలంలోని సాదువెల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన సుంకే హరీష్ వ్యవసాయదారుడు. అతని మూడేళ్ల కుమారుడు శశిధర్ అంగన్వాడి కేంద్రంలో చేర్పించారు. రోజులాగే ఆ బాలుడిని అంగన్వాడికి పంపించి వారు వ్యవసాయ పనులకు వెలుతారు. గురువారం సాయంత్రం అంగన్వాడి కేంద్రం నుండి ఇంటికి వెళ్లే క్రమంలో ఆ బాలుడు పై వీధి కుక్కలు చుట్టూ ముట్టి విచక్షణ రహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.



బాలుడు శరీరాన్ని చిద్రం చేస్తున్న కుక్కలను స్థానికులు చూసి వెళ్ళగొట్టారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటా హుటిన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేసిన వైద్యులు బాలుడికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వందల సంఖ్యలో విధి కుక్కలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు,గ్రామ పంచాయతీ పాలకవర్గం మేలుకొని వీధి కుక్కల దాడుల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపుకై ఇంటింటా ప్రచారం



రామన్నపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): మండలంలోని వెల్లంకి గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ను గెలిపించాలని, విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గత ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఆయన విజయానికి సోపానాలు అవుతాయని తెలియజేశారు. గ్రామంలో అత్యధిక మెజార్టీ సాధించి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు గంజి బాలమని, నకరికంటి అశోక్, ఎడ్ల నరేందర్ రెడ్డి, కర్రె రమేష్, పర్ని మాధవరెడ్డి, రవ్వ ఇస్తారి, ఈసం ప్రభాకర్ రెడ్డి, తలారి నరసింహ, తలారి స్వామి, జినుక శేఖర్, కర్రె రాజు, గుని దినేష్, ఎడ్ల రామచంద్రారెడ్డి, గూని ఎల్ల స్వామి, గూని మహేష్, పోచబోయిన జంగయ్య, మండల నరసింహ, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మనం మారుదాం సిరిసిల్లను మార్చుదాం

**– స్థానికంగా ఉన్న నాయకులనే గెలిపించుకోవాలి**







రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్16 (తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్, తుర్కపల్లి, రామలక్ష్మణ పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ యొక్క జిల్లా అధికార ప్రతినిధి మిరియాల్కర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇల్లు ఇల్లు తిరిగి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటిలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500/– రూపాయలు అలాగే రూ.500/– లకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకుఆర్టీసీ బస్సులోఉచిత ప్రయాణం, రైతు భరోసా క్రిందప్రతి యేట రైతులకు కౌలు రైతులకు రూ.15000/– రూపాయలు, రూ.12000/– వ్యవసాయ కూలీలకు కూడా ఇస్తామని, వరి పంటకు రూ.500/– రూపాయల బోనస్ అలాగే గృహజ్యోతి పథకంకింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని, ఇల్లులేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం మరియు 5 లక్షల రూపాయలు ఇస్తామని, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాలను యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు, చేయుత పథకం కింద నాలుగు వేల రూపాయల నెలవారీ పెన్షన్ ఇప్పిస్తామని 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా వర్తింపచేస్తామని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కచ్చితంగా ప్రతి ఇంట్లో ఉన్న వారందరు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ఆ నలుగురిని ఓడించి ఇంటికి పంపాలని అప్పుడే ఉద్యోగాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ గుర్తుపైన ఓటు వేసి మన స్థానిక నేత ముస్తాబాద్ మండలం నామాపుర్ గ్రామా ముద్దుబిడ్డ కెకె మహేందర్ రెడ్డి కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, మైసయ్య, ఎల్లయ్య, నర్సయ్య, వెంకట్,బాలు, లింగంపల్లి వినయ్, విజయ్,శ్రావణ్, మహిళ నాయ కురాలు మంజుల, మరియుయూత్‌నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నెరేళ్ల థర్డ్ డిగ్రీ బాధితుడు నిరసన

**– కేటీఆర్ కి వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయింపు**

**– తమకు న్యాయం చేయాలని పోలీస్ లను నిలదీసిన బాధితుడు**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రం లో నెరెళ్ల బాధితుడు కోలా హరీష్ మంత్రి కేటీఆర్ కు వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించి అతనిపై నిప్పులు చేరిగి దుంమెత్తి పోశారు. సిరిసిల్లకు పట్టిన మరో నయుమ్ కేటీఆర్ అని అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తనకు న్యాయం చేయాలంటూ రోదిస్తూ నిరసన తెలిపారు నేరెళ్ల ఘటన జరిగి, ఎనిమిది సంవత్సరాలవుతుంది నేరెళ్ల బాధితుల విషయంలో కేటీఆర్ కి సంబంధం లేకపోతే తమకు ఎందుకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నేరెళ్ల ఘటనలో థర్డ్ డిగ్రీ చేసి తమ జీవితాలను నాశనం చేశారని తనను ఎందుకు పనిరకుండా చేశారని, ఎక్కువసేపు నిల్చోలేక పోతున్నానని కన్నీరు మున్నీరు అయ్యారు. నిన్న జరిగిన సభలో ప్రభుత్వం దళితుల పక్షాన ఉందని చెప్తున్నారని, ఎక్కడ అనుకూలంగా ఉన్నదో చెప్పాలని, తను దళితుడనేనాని జరగలేదని అలాగే మిగతా బాధితులకు కూడా ఎలాంటి న్యాయం చెయ్యని వ్యక్తి అని సిరిసిల్లలో కేటీఆర్ కు ఓట్లు అడిగితే అర్హత లేదని విమర్శించారు. ఓట్లు అడడగనికి వస్తే అడ్డుకుంటామని తప్పు చేసిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. తన ప్రమేయం లేకుంటే సదురూ పోలీస్ అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ

**– శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దు**

**– సమస్యలు లేవలెత్తితే కఠిన చర్యలు**

**– హెచ్చరికలు జారీ**

**చేసిన డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను భువనగిరి జిల్లా డీసీపీ రాజేశ్ చంద్ర ఐపిఎస్ పరిశీలించారు. శాంతిభద్రతలకి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, ఎవరైనా సరే సమస్యలు తలెత్తే విధంగా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. డీసీపి వెంట చౌటుప్పల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై.మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మోతీరాం లు కలిసి సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రజలు అన్ని గ్రామాల లో శాంతియుతంగ తమ యొక్క ఓటును వినియోగించు కోవాలని, ఎన్నికల నిబంధనల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారని, ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు జరుగుతుందని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎం. లక్ష్మయ్య, స్టేషన్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎ. జయరాజు

**– గురువారం పదవి బాధ్యతలు స్వీకరణ**

**– బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగతోత్సవ కార్యక్రమం**




భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎ.జయరాజు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిగా ఈరోజు బాధ్యతలు తీసుకున్న ఎ. జయరాజు జిల్లాకు విచ్చేయటం ఎంతో శుభపరిణామమని, వారి సూచనలు, సలహాలతో త్వరితగతిన కేసులు పరిష్కరించటములో భువనగిరి న్యాయవాదుల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టులలో పెండింగులో ఉన్న కేసులును పరిష్కరించేలా కృషి చేస్తామని, ముఖ్యంగా పాత కేసుల పరిష్కారములో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపి, డిసెంబర్ రెండవ శనివారం 9వ తేది నాడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి పోలీసు మరియు న్యాయవాదులు సహకారం అందించాలని కోరారు.

కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి కె మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జిల్లా న్యాయమూర్తి జి.కవిత, బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీలో చేరిన కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్

**– ప్రజల ఆశీర్వాదంతో నా గెలుపు తథ్యం**
**– బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలో కారు జోరుకు బ్రేకులు పడుతున్నాయి. ఎన్నికల దగ్గర పడుతున్నా కొద్ది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వరుసగా బీఎస్పీ పార్టీలోకి క్యూ కడుతున్నారు. దీంతో ఏనుగు బలం పెరిగి పోతుండగా, కారు జోరు తగ్గుతుంది. కాంగ్రెస్ పార్టీ సైతం ప్రచారంలో వెనుకబడి పోయింది. దీంతో నియోజకవర్గం వ్యాప్తంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం 20వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,పెన్ పహాడ్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి శోభన్ బాబు బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో గురువారం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ప్రజా ప్రతినిధులకు గుర్తింపు లేదని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో మంత్రి కనీసం నాలుగు సార్లు కలిసే అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి అంటే రోడ్లు, స్మశాన వాటికలు కావని, ప్రజలకు కడుపు నింపే పథకాలు రావాలని అన్నారు.



మంత్రి జగదీశ్ రెడ్డి అహంకారానికి బలైన వారు చాలామంది ప్రజాప్రతినిధులు ఉన్నారని, కానీ వారు బయటపడడం లేదని అన్నారు. నన్ను చూసి ఇకనైనా బయటికి రావాలని పిలుపునిచ్చారు. బహుజనులు అంతా ఏకమై వట్టె జానయ్య యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఒక్కసారి గెలిపిస్తేనే దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా జగదీష్ రెడ్డికి అవకాశం కలిపిస్తే దోపిడి దొంగగా మారి సూర్యాపేట సంపదను దోచుకున్నాడని అన్నారు. మంత్రి తన మామ మధుసూదన్ రెడ్డి ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తే, వారు తప్పని పరిస్థితులో రోడ్డు ఎక్కితే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఉ ద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోకపోతే మంత్రి జగదీష్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. నా వద్దకు వచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు, ఫోన్లు కూడా టాప్ చేస్తున్నారని, మనం ప్రజా స్వామ్యంలోనే బతుకుతున్నామా అని ప్రశ్నించారు. అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్న నాయకులకు నవంబర్ 30 వ తేదీన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

పాచ్చ నాయక్ తండాలో అభివృద్ధి చేయలేదని వెంటపడి తరిమిన మా అక్క చెల్లెళ్లకు కాళ్లు కడిగితే తప్పేముందని, దాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 46 జీఓ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగినా మంత్రి దానిపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఆపద వస్తే 108 వచ్చిన విధంగా మీ ముందుకు వచ్చి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఏ గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన పూర్తిస్థాయి సహకారం అందించి గెలుపు దీవెనలు అందిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలంతా గమనించి బహుజనులు అంతా ఏకమై ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్, ధరావత్ నీలాభాయి లింగా నాయక్, నాయకులు మీర్ అక్బర్, కుంభం నాగరాజు, బత్తిని వెంకటేశ్, మోదుగు విజయ్, భారీ అశోక్, వట్యాల శేఖర్, శరత్, తదితరులు పాల్గొన్నారు.


# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్




ఇబ్రహీంపట్నం, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే స్థాయి సీనియర్ నాయకులు దండెం రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో చేరారు. దీనితో మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**– బీర్ల ఐలయ్య**









బొమ్మలరామారం, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్లా ఐలయ్య ప్రచారం జోరుగా సాగుతుంది. మండలంలోని ఫకీరు గూడెం, మేడిపల్లి, మైలారం, మైలరం తాండ, నాగినేనిపల్లి, తిరుమలగిరి, మైసిరెడ్డిపల్లి, హాజీపూర్, ధర్మారెడ్డిగూడ, మల్యాల, బొమ్మలరామారం, పెద్ద పర్వతాపురం, పాత రంగాపురం, కొత్త రంగాపురం, రామలింగంపల్లి, తూముకుంట, బండకింది పల్లి, బండకాడిపల్లి, జలాల్ పురం, యావపురం గ్రామంలో కొనసాగింది. ఈ కార్యక్రమనికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రచారంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

**కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల జోష్**

అండెం సంజీవరెడ్డి, బీర్ల ఐలయ్య, సమక్షంలో తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ మంగ్య నాయక్ తో పాటు వార్డు సభ్యులు, బొమ్మాలరామారం మండలం మైలారం తాండ సర్పంచ్ సరియా తో పాటు వార్డు సభ్యులు, బొమ్మాలరామారం మండల మాజీ ఎంపీపీ కౌసల్య, గుండాల మండలం, బ్రాహ్మణపల్లి, వంగాల, రాజపేట మండలం చల్లూరు తో పాటు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బిఅరెస్ బిజెపి, పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య గారిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సునీత పాలన పైమండిపడ్డారు.బొమ్మాలరామరం మండలం హైదరాబాద్ కు కుతావేటు దూరంలో ఉన్న ఏలంటి అభివృద్ధి చేయలేదన్నారు. మండలంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు గా ఉన్నాయని, ఈ రోడ్ల వెయ్యలేని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, అలేరు నియోజక వర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తావని ప్రశ్నించారు.ఎమ్మెల్యే గెలవగానే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. లింకురోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ సారి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనికోరుతూ ఆరుగ్యారెంటీలను ప్రజలకు వివరిం చారు.

# తగ్గుతున్న విద్యుత్తు సరఫరా!

గరిడేపల్లి,:విద్యుత్తు కోత పెట్టడంతో వ్యవసాయానికి కనీసం 12 గంటల సరఫరా అయ్యే పరిస్థితి లేదు. దీంతో రైతులంతా సాగర్ నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పుడు వరి ఉన్న దశలో నీరు తగ్గితే తెగుళ్ల ఉద్ధృతి పెరిగి పెట్టుబడి తడిసి మోపెడవుతుంది. ఇప్పటికే మంచు, చలి తీవ్రతకు అగ్గితెగులు సోకి పొలం ఎదుగుదల లేక అదనపు యూరియాతో అవస్థలు పడుతున్నారు. అందుకే రైతులు సాగర్ నీటినైనా క్రమం తప్పకుండా నిరంతరాయంగా ఇవ్వాలని, అత్యవసరమైతే 3 రోజుల నిలుపుదల చేసి మిగతా రోజుల్లో విడుదల పద్ధతి కొనసాగించాలని మొర పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆరు రోజులు నిలిపివేస్తున్నారు. సాగర్‌లో పుష్కలంగా నీరుండటంతో అవైనా ఇవ్వాలని, వరి పంటను కాపాడాలని వేడుకుంటున్నారు. ఆయకట్టులో నాట్లు, వెదజల్లడం, డ్రమ్‌స్మీడర్ పద్ధతుల్లో వరి సాగు చేశారు. చాలా మంది నవంబరు చివరి వారంలోనే యాసంగి నాట్లకు ఉపక్రమించగా ఎక్కువ మంది డిసెంబరు నాటికి పూర్తి చేశారు. డిసెంబరులో నాట్లు పూర్తి చేసిన వరికి ఇప్పుడు నీటి వినియోగం ఎక్కువ అవసరం. మార్చి 15 వరకు వరికి కీలక దశ (పొట్ట, ఈత దశకు వస్తుంది) కావడంతో నీరు అధికంగా వినియోగించుకుంటుంది. దీనికి తోడు ఎండల తీవ్రత పెరగడంతో ఆవిరి శాతం ఎక్కువే. ఈ దశలో నీరు లేక పొలం ఆరిపోయినా అగ్గితెగులు, దోమ ఉద్ధృతమవుతాయి. సాగర్ జలాశయంలో యాసంగి పంటకు నిరంతరరాయంగా నీరు విడుదల చేయడానికి అవసరమైన నీరుంది. ప్రణాళిక లేకపోవడం, ప్రధాన కాల్వను నాలుగు ముక్కలుగా చేసి నిర్వహణ చేపట్టడం వంటి సమస్యలతో నీరు విడుదలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. గతంలో సాగర్ నుంచి ఖమ్మం, ఆంధ్ర వరకు ఒక్కరిదే నిర్వహణ, పర్యవేక్షణ ఉండేది. ఇపుడు నలుగురు డీఈలు, సీఈలకు పర్యవేక్షణ బాధ్యత వచ్చింది. దీంతో ఎవరికి వారే తమ పరిధిలో నిబంధనల ప్రకారం నీరు విడుదల చేద్దామనే ధోరణిలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని సాగర్ ఆయకట్టులో యాసంగి పంట కాపాడేందుకు నిరంతరాయంగా విడుదల చేస్తే 45 టీఎంసీలు చాలు. ఇపుడు అమలుచేస్తున్న వారబందీ ప్రకారం 35 టీఎంసీలు సరిపోతున్నాయి. అంటే కేవలం పది టీఎంసీలు అదనంగా వాడుకుంటే యాసంగిలో పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయవచ్చు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వారబందీ లేకుండా విడుదల చేయాలని, తప్పనిసరిగా పాలేరు పంపాలంటే మూడు రోజులు నిలుపుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజలకు వరం





**– మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్లక్ష్మి**


రాజాపేట, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజలకు వరమని రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి అన్నారు. గురువారం ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కొత్తజాల గ్రామం లో గ్రామ సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్ తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రకమైన సంక్షేమ పథకాలు అందాయని, ఆలేరులో ముచ్చటగా మూడవసారి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి 50,000 వేల భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచులకు బొట్టు పెట్టి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు,గ్రామ శాఖ అధ్యక్షులు చెప్పాలా మహిపాల్, గంధమల్ల సురేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం పోలింగ్ నమోదుకు చర్యలు తీసుకోవాలి

**– మున్సిపల్ కార్యాలయంలో సమావేశం**
**– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీల పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భువనగిరి మున్సిపల్ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు, రీసోర్ పర్సన్స్, సూపర్వైజర్లతో మాట్లాడుతూ, పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకునేలా, వంద శాతం ఓటింగ్ కోసం క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఉండాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈనెల 21 లోగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు అందేలా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఏరోజు ఎక్కడ, ఎలా పంపిణీ చేసే వివరాల షెడ్యూలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, ఓటరు స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ ఎన్ని పంపిణీ







చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజక వర్గం వారిగా రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు 22 వ తేదీ నాడు రిటర్నింగ్ అధికారికి అందచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రీసోర్స్ పర్సన్స్, సూపర్వైజర్లు వార్డులలో ప్రజలకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించాలని, ఓటు వేయడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలిసేలా అవగాహన కలిగించాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికల ప్రక్రియకు సి-విజిల్ యాప్ చాలా తోడ్పడుతుందనే విషయం ప్రజలకు తెలిసేలా తమ కార్యాచరణ ఉండాలని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై బాధ్యత గల పౌరునిగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందనే విషయాలను వివరించాలని, సి - విజిల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, సెక్టార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా పరిహారం మరింత వేగంగా

నల్గొండ:ఒక్కో సారి రైతు చనిపోయినా.. ఆ కుటుంబ సభ్యులకు బీమా ఉందనే విషయం తెలియకపో వచ్చు. రైతు చనిపోయారనే సమాచారం వ్యవసాయ అధికారుల చేరడంలేదు. దీంతో పరిహారం అందకపోవడం వల్ల ఆ రైతు కుటుంబం నష్టపోతుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండటం కోసం ప్రభుత్వం రైతు బీమా నియమ నిబంధనల్లో మార్పులు చేసింది. రైతు బీమా పథకాన్ని మరింత కట్టుదిట్టం చేసింది. ప్రమాదం, అనారోగ్యంతో కర్షకుడు మృతి చెందితే ఆ కుటుంబానికి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సాయంగా అందిస్తుంది. రైతుల తరఫున బీమా ప్రీమియం సొమ్ముకు ఏటా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఒక రైతు మృతి చెందితే అందుకు సంబంధించి రైతు బీమా దరఖాస్తు ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలి. ఆ బాధ్యతను ఆ గ్రామ వ్యవసాయ విస్తరణ, మండల వ్యవసాయ అధికారులపైనే ఉంచారు. బాధిత కుటుంబ సభ్యులు సమాచారాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలి. లేదా వ్యవసాయ విస్తరణ అధికారులే తెలుసుకుని వెంటనే ధ్రువీకరణ పత్రాలన్ని సిద్ధం చేయించి వారే రైతు బీమా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇదంతా వారంలో పూర్తిచేయాల్సి ఉంటుంది. అలా చేయకపోతే.. జిల్లా వ్యవసాయ అధికారులు సంబంధిత ఏవోలు, ఏఈవోలను తమ కార్యాలయానికి పిలిచి ఆ ప్రక్రియ ఎందుకు పూర్తి చేయలేదో ప్రత్యేక రికార్డులో వారి వివరణ తీసుకుంటారు. ఇలా అధికారులను బాధ్యులుగా చేస్తూ.. నిబంధనలు మార్చడంతో రైతులకు మేలు జరగనుంది. నల్గొండ జిల్లాలో గడిచిన అయిదేళ్లలో 6,091 మంది రైతులకు రూ.304.55 కోట్లను రైతు బీమా పరిహారం అందజేశారు. కుంట నుంచి ఆపై ఎన్ని ఎకరాలున్నా రైతు బీమాకు అర్హులే. వయసు 18 నుంచి 59 ఏళ్లు లోపు ఉండాలి. రైతు మృతి చెందగానే మరణ ధ్రువీకరణ పత్రం, పాసుపుస్తకం, నామినీ ఆధార్ కార్డు, నామినీ బ్యాంకు ఖాతా పుస్తకం, బీమా క్లయిము పత్రం వెంట వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలి.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి





యాచారం, నవంబర్ 16(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాచారం మండలం లోని కుర్మిద్ధ, తాడిపర్తి, నానక్ నగర్, నక్కర్త మేడిపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ రోడ్ షో నిర్వహించి, గ్రామాల చౌరస్తాలలో ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్మాసిటీలో పట్టా భూములు ఎవ్వరూ కొల్పోరని స్పష్టం చేశారు.

ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ వాళ్లు రెచ్చగొట్టే కార్యక్రమాలు చేసి ప్రజలను ఇబ్బందు లకు గురి చెయ్యొద్దని, వాస్తావాస్తవాలు త్వరలోనే తెలుస్తుందని, అసైన్డ్ భూములు కోల్పయిన వారందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. తాడిపర్తి గ్రామ సీనియర్ నాయకురాలు, మాజీ ఉపసర్పచ్ ముప్పిడి బుగ్గమ్మ మంచిరెడ్డి సమక్షంలో చేరారు. తాటికుంట మైసమ్మ ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని మంచిరెడ్డి హామీ ఇచ్చారు.

# లక్ష్యం సరే.. మొక్కలేవి?



సారంగాపూర్:రెండేళ్ల పాటు పంచాయతీలు నిర్వహణ కొనసాగించగా కొంత కాలం మేర మొక్కలు కనిపించాయి. కొంత కాలంగా పంచాయతీ చేతులెత్తేయడంతో ప్రస్తుతం మొక్కలు కనిపించకుండా పిచ్చిమొక్కలు, ఏడారిగా మారాయి. దాదాపు అధిక శాతంలో ఇదే పరిస్థితి ఏర్పడింది. ఏటా లక్ష్యాన్ని నిర్దేశించుకుకొని మొక్కలు నాటడంలో చూపుతున్న శ్రద్ధ వాటి సంరక్షణలో మాత్రం కనిపించడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది జిల్లాలోని 380 పంచాయతీల్లో 17.53 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందులో ఇళ్లలో నాటేందుకు 4.50 లక్షలు కాగా మిగతా మొక్కలు వివిధ ప్రాంతాల్లో నాటనున్నారు. ఇప్పటికే ఆయా పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకం ప్రక్రియ కొనసాగుతుంది. వీటికి తోడు గతంలో పల్లెల్లో కోతుల ఆహార ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేస్తున్నారు. కొంత పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంట ఉన్న మొక్కలు కనిపిస్తున్నా.. మిగతా హరిత వనాలు, మంకీ ఫుడ్ కోర్టులు కనపడకుండా పోతున్నాయి. కొన్నేళ్లుగా జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు 21,308 ప్రాంతాల్లో 233.33 లక్షలు(2.33 కోట్లు) మొక్కలను నాటినట్లు లెక్కలు చెపుతున్నాయి. గతేడాది 2022–23లో జిల్లా వ్యాప్తంగా 1644 ప్లాంటేషన్లలో 25 లక్షల మొక్కల లక్ష్యానికి గానూ 23,99,263 మొక్కలు బతికి ఉన్నట్లు రికార్డుల్లో కనిపిస్తున్నాయి. అధికారుల లెక్కల ప్రకారం గతేడాది 95.97 శాతం మొక్కలు బతికి ఉన్నట్లు లెక్కల్లో చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో కనీసం 50శాతం మొక్కలు బతికి ఉండడంలేదన్ని బహిరంగ రహస్యం. ఇందుకు ప్రతి నెలలో పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీరందించడమే కాకుండా పలు చోట్ల కూలీల ద్వారా కూడా మొక్కలకు నీరందిస్తూ డబ్బులు చెల్లిస్తున్నారు. అయినప్పటికీ మొక్కలు కనిపించకపోవడంతో నిధులు వృథా అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని ప్రతి మండలంలో రెండు కోతుల ఆహార ప్రాంగణాలు ఏర్పాటు చేసి మొక్కలను నాటారు. అనేక ప్రాంతాల్లో వనం కనపడకుండా పోయింది. నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించడంతో అప్పటికే పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ భారంగా మారడంతో వాట నిర్వహణపై చేతులెత్తేశారు. దీనివల్ల ఆయా ప్రాంగణాల్లో మొక్కలు కనపడకుండా పోయి.. పిచ్చిమొక్కలతో నిండిపోగా, మరికొన్ని ప్రాంతాల్లో అసలు మొక్కలే కనపడడంలేదు. దీనివల్ల కోతులు ఇళ్లు, పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. అలాగే ప్రతి ఇంటికి అయిదు చొప్పున మొక్కలు లక్ష్యం కోసం ఇంటింటికి అందిస్తున్నారే తప్పా.. వారికి అవసరమైన మొక్కలను అందించకపోవడంతో తీసుకున్న వెంటనే పక్కన పడేస్తున్నారు. కొందరు ఇంటి ఆవరణలో స్థలం లేనప్పటికీ మొక్కలు అందించడంతో వృథా అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

# ఎదురేలేని మట్టి దందా

పాల్వంచ:జిల్లా కేంద్రంలో నివాస భవనాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణాలు జోరుమీదున్న తరుణంలో మట్టికి డిమాండ్ ఏర్పడింది. మరోవైపు పాల్వంచ – భద్రాచలం, పాల్వంచ – అశ్వారావుపేట మార్గాల్లో వ్యవసాయ భూములు వెంచర్లుగా మారుతున్నాయి. పట్టణ సమీపంలో హైవేకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో ప్రముఖ కంపెనీలు షోరూంలు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నాయి. దీంతో గ్రావెల్‌కు భారీ డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా కొందరు అక్రమార్కులు ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లోని మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని రాజాపురంలో అసైన్‌మెంట్, పాండురంగాపురం, తోగ్గూడెం, రెడ్డిగూడెంలోని ప్రభుత్వ, అటవీ భూముల్లో నాణ్యమైన మట్టి నిల్వలు విస్తారంగా ఉన్నాయి. వీటిని అక్రమంగా తోడుకుని.. భవన నిర్మాణాలకు తరలించి.. కాసులు చేసుకుంటున్నారు. ఈ దందా వెనక ఓ సిండికేట్ ఉంది. రాత్రి పది గంటలు దాటితే చాలు.. జేసీబీల సాయంతో పదుల సంఖ్యలో లారీలను మట్టితో నింపి డంప్‌కు తరలిస్తున్నారు. తెల్లవారుజామున అయిదు గంటల్లోపు తంతు ముగిస్తున్నారు. రూ.లక్షలు గడిస్తున్నారు. ఇటీవల పాల్వంచ గ్రామీణం ఆర్.ఐ. హచ్చా ఆధ్వర్యంలో రాజాపురం వద్ద రెండు లారీలు, ఒక జేసీబీ, తోగ్గూడెం నుంచి పాల్వంచకు మట్టి నింపుకొని వస్తున్న మరో రెండు లారీలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణం ఎస్సై ఆధ్వర్యంలో రాజాపురం వద్ద మట్టి లారీని సీజ్‌చేశారు. గతేడాది ఇలా సుమారు 20 లారీలను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. వీరికి చిక్కకుండా.. గుట్టుగా నిశీధి వేళల్లో గ్రావెల్ తరలించి కాసుల



పంట పండిస్తున్నారు అక్రమార్కులు. నాలుగు గ్రామాల్లోంచి నిత్యం 40 నుంచి 60 లారీల్లో 100 నుంచి 150 వరకు ట్రిప్పుల మట్టిని తవ్వి తరలిస్తున్నారు. బసవతారక కాలనీ పంచాయతీ వీరునాయక్‌తండా సమీపంలో ఓ దేవాలయం పక్కన డంప్ చేస్తున్నారు. అక్కడ్నుంచి సరఫరా చేస్తున్నారు. ఒక్కో లారీ గ్రావెల్‌ను రూ.3–6 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇలా నెలకు సుమారు రూ.2 కోట్ల వరకు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. పలుకుబడి గల ఓ వ్యక్తి ఈ దందాను అదుపులోకి తీసుకుని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. 'అంతా నేనే చూసుకుంటా.. ఎవరూ అడ్డుకోలేరు..' అంటూ ప్రోత్సహిస్తున్నాడని, వ్యాపారుల నుంచి నెలవారీ వసూళ్లు చేస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ, అటవీ, మైనింగ్ అధికారులు ప్రభుత్వ గుట్టలు కరిగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ధ్రువపత్రాల పరిశీలన.. అభ్యంతరాల వెల్లువ

కరీంనగర్ విద్యావిభాగం: ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించిన తాత్కాలిక సీనియారిటీ జాబితాలోని బోధకుల ధ్రువపత్రాల పరిశీలనను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అధికారులు చేపట్టారు. అన్ని విభాగాల నుంచి స్థానిక సంస్థల యాజమాన్యాల పరిధిలో 257 మంది, ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో 38 మందిని జిల్లా విద్యాశాఖ పిలిచింది. మల్టీజోన్ పరిధిలో ప్రధానోపాధ్యాయుల పోస్టులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించనున్నారు. అయితే ఇప్పటికే సీనియారిటీ జాబితాలు వెల్లడించినా వాటిల్లో పలు లోపాలు ఉన్నట్లు అభ్యంతరాలు వెల్లువెత్తడంతో వాటికి సంబంధించిన వివరాలను మరోసారి పరిశీలించారు. ఇందుకోసం డీఈవో కార్యాలయంలో ప్రత్యేక పరిశీలన బృందాలను ఏర్పాటు చేశారు. జాబితాలోని ఉపాధ్యాయులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, సర్వీసు రికార్డులతో హాజరయ్యారు. సీనియారిటీ జాబితాలో వెలువరించిన వివరాల్లో తప్పులు, చేర్పులు, మార్పులపై అభ్యంతరాలను స్వీకరించారు. అయితే డీఎస్సీ ర్యాంకులు, మార్కులు, నియామక తేదీలు, ఉద్యోగంలో చేరిన తేదీలు వంటి వాటిలో పొరపాట్లు దొర్లడంతో సీనియారిటీలో వారి కంటే వెనుక నిలవాల్సిన వారు జాబితాలో ముందుకొచ్చారని పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పొరుగు జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన వారి సర్వీసును ఇక్కడ విధుల్లో చేరిన తేదీని పరిగణనలోని తీసుకోలేదని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.398 వేతనంతో నియామకమైన వారి క్రమబద్ధీకరణ, నియామక తేదీలు వంటి ఇతర వివరాల్లో కూడా పొరపాట్లు జరిగాయని వాటిని సవరించాలని ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చారు. జిల్లా విద్యాశాఖ ఇలాంటి అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిశీలన చేసి



నిజమైతే జాబితాలో సవరించి వరంగల్ ఆర్జేడీకి వాటిని సవరించే పనిలో నిమగ్నమైంది. పదోన్నతిపై ప్రధానోపాధ్యాయుల పోస్టులను తీసుకునే విషయంలో పలువురిలో అనిశ్చితి నెలకొంది. మల్టీజోన్ పరిధిలో ఈ పోస్టులను పదోన్నతి ద్వారా పొందే అవకాశమున్న పలువురు స్కూల్ అసిస్టెంట్లు దీనిని వదులుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న జిల్లాను వదిలి దూరంగా ఉన్న జిల్లాకు పదోన్నతిపై పోస్టింగ్‌ను పొంది పని చేసేందుకు పలువురు అనాసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని వదులుకునేందుకు సిద్ధమవుతున్నా.. వారికి నాట్ విల్లింగ్ అవకాశాన్ని కల్పించడంలేదని పేర్కొంటున్నారు. పదోన్నతి పొందిన వారు కూడా ప్రధానోపాధ్యాయుడి పోస్టులో విధుల్లో చేరని కారణంగా అది ఖాళీగా మిగులుతుందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.దయానంద్ పేర్కొన్నారు. నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను ప్రభుత్వం కల్పిస్తే పదోన్నతిని కోరుకునే మరికొందరికి ప్రయోజనంగా ఉంటుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.దామోదర్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రాజెక్టులకు నిధుల వరద



కుమ్రం భీం ఆసిఫాబాద్, : ఆసిఫాబాద్ మండలం కుమ్రం భీం అడ ప్రాజెక్టు 2006లో రూ.270 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్–టీ నియోజవర్గాల్లోని 45,500 ఎకరాలకు సాగు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిర్మాణంలో జాప్యం కారణంగా ఈ ప్రాజెక్టు వ్యయం ఇప్పటికే మూడింతలు పెరిగింది. ఇప్పటివరకు సుమారు రూ.498 కోట్లు ఖర్చుచేయగా, ప్రస్తుతం ప్రధాన కాలువల నిర్మాణ పనులు సాగుతున్నాయి. ప్రభుత్వం తాజాగా మరో రూ.23.22 కోట్లను ఈ ప్రాజెక్టుకు కేటాయించింది. భూసేకరణ పనులను ఇప్పటికే వేగవంతం చేసిన అధికారులు వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఆసిఫాబాద్, రెబ్బెన మండలా ల్లోని 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1977లో నిర్మించిన వట్టివాగు ప్రాజెక్టుకు ప్రత్యేక తెలంగాణలో ప్రభుత్వం నిధులను కేటాయించడంతో జీవం పోసుకుం టోంది. రూ.120 కోట్ల అంచనాతో 1977 ప్రారంభమైన వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణం 1998లో పూర్తయ్యింది. కానీ.. నాణ్యతాలోపం కారణంగా ప్రధాన కాలువతోపాటు, చిన్న కాలవలకు గండ్లు పడడంతో రైతులకు నీరందించలేక పోయింది. రూ.9 కోట్లతో మళ్లీ మరమ్మతులు చేపట్టినా కనీసం స్థాయిలో కూడా సాగునీరు అందించలేని దుస్థితి నెలకొంది. నీరున్నప్పటికీ కాల్వలన్నీ పూడికతో నిండిపోవడంతో ప్రాజెక్టు పూర్తిగా నిరుపయోగంగా మారింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రైతులకు ఉపయోగపడేలా మార్చేందుకు రూ. 3 కోట్లు కేటాయించి మళ్లీ జీవం పోస్తోంది. కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగుపై 2005లో 15 వేల ఎకరాలకు నీరందించేందుకు రూ.125 కోట్లతో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టు నేటికీ అసంపూర్తిగానే ఉంది. క్రస్ట్ గేట్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యింది. కుడి.. ఎడ ప్రధాన కాల్వతోపాటు చిన్న కాల్వల పనులు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ప్రాజెక్టు కాల్వల నిర్మాణ పనులు భూసేకరణ కారణంగా నిలిచిపోయాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసేందుకు రూ. 12 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

ప్రభుత్వం వార్ధా బరజ్‌కు పెద్దపీట వేసింది. జిల్లాలో సుమారు లక్షా 56 వేల ఎకరాలు, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం వార్ధా బారాజ్‌ను నిర్మిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో అధికారులు ఇటీవలే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన పూర్తి నివేదికలు తయారుచేశారు. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 101.75 కోట్లు కేటాయించింది.

వార్ధా నదిపై బరాజ్ నిర్మాణంతో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలోని 11మండలాల్లో దాదాపు 2 లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూర్, చింతలమానెపల్లి, కౌటాల, సిర్పూర్–టీ, దహెగాం మండలాలతోపాటు ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రెబ్బెన, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, తాండూర్ మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందనున్నది.

# కొనసాగుతున్న పనులు!



జగిత్యాల: అయిదేళ్ల క్రితం పురపాలికల ప్రగతి కోసం టీయూఎఫ్ఐడీసీ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. టెండర్ల నిర్వహణలో అక్రమాలు, గుత్తేదార్ల నిర్లక్ష్యం వెరసి అభివృద్ధి కొనసా...గుతూనే ఉంది. పట్టణానికి టీయూఎఫ్ఐడీసీ కింద రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటి వరకు కేవలం రూ.30 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిన రూ.20 కోట్ల పనులు ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. పట్టణం జిల్లాకేంద్రంగా విస్తరించినప్పటికీ ఆస్థాయిలో సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అప్పటి తీర్మానాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు లేవు. చాలావరకు వాటి రూపురేఖలు మార్చడం స్వపక్ష, విపక్ష సభ్యుల మధ్య వివాదానికి కారణమైంది. పట్టణ ప్రధాన సమస్య యావర్‌రోడ్డు విస్తరణకు బల్దియా రూ.3 కోట్లు కేటాయించి పనులు చేపట్టింది. కానీ ప్రభుత్వస్థలాల్లో మినహా ప్రయివేటు భవనాల ప్రాంతాల్లో రహదారి ఇరుకుగానే ఉంది. ధరూరు, మంచినీళ్లబావి వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకానికి రూ.8 కోట్లు కేటాయించారు. పనులు పూర్తయినా డివైడర్లు చిన్నగా ఏర్పాటు చేయడం, రంగుల పేరిట అక్రమాలు చోటుచేసుకోవడంతో ఈ పనులు పెద్ద వివాదాన్నే సృష్టించాయి. చివరకు ఎమ్మెల్యే ప్రభుత్వానికి అక్రమాలపై లేఖ రాయడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. కొత్తబస్టాండు నుంచి గడియారం ఇక్కడి నుంచి లడ్డుఖాజా చౌరస్తా వరకు తారురోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తిచేశారు. రహదారి నిర్మాణం తరువాత మిషన్ భగీరథ పనుల కోసం తవ్వకాలు చేపట్టడంతో రోడ్డు చాలావరకు ధ్వంసమైంది. రాజీవ్‌బైపాస్ రహదారి పునర్నిర్మాణానికి రూ.3 కోట్లు కేటాయించారు. 3 ఏళ్లయినా పనులు చేపట్టకపోవడంతో రహదారి పూర్తిగా శిథిలమైంది.గత 2 నెలల క్రితం ఎట్టకేలకు ఈ రోడ్డును నిర్మించారు. పట్టణంలో పలు వార్డుల్లో అంతర్గత రహదారులు, మురుగుకాల్వలు శిథిలావస్థకు చేరాయి. శివారు, విలీన పంచాయతీల్లో రహదారులు కాల్వలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకోసం టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.11 కోట్లు కేటాయించారు.పనులు కొబ్బరికాయ కొట్టే దశలోనే ఉండిపో యాయి. పట్టణంలోని మోతె, కండ్లపల్లి చెరువుల సుందరీకరణకు రూ.2 కోట్లు కేటాయించారు. కానీ ఇప్పటి వరకు 80 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. రూ.1.50 కోటకలతో చేపట్టిన చింతకుంట, మోతె శ్మశానవాటికలు సైతం 80 శాతం మేరకు ప్రగతి సాధించాయి.

# మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి


సోన్, : తెలంగాణ ప్రభుత్వం హరితహారాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేప థ్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు వృద్ధిరేటు గణనీయంగా ఉంది. నిర్మల్ మండలంలోని 20 గ్రామ పంచా యతీల్లో ఇప్పటికే గ్రామ నర్సరీలను ఏర్పాటు చేసి ఒక్కొక్క నర్సరీల్లో 11 వేల మొక్కల చొప్పున పెంచేందుకు కార్యాచరణ రూపొందిం చారు. ఇప్పటికే అన్ని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన అధికారులు పండ్లు, పూల మొక్కలు, డెకరేషన్ మొక్కలు, నీడనిచ్చే మొక్కలు వంటి 9 రకాల వంటి విత్తనాలను నాటారు. అవి మొలకెత్తే దశకు చేరుకున్నాయి. మొక్కలు త్వరగా పెరిగేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. నర్సరీలపై గ్రీన్‌షెడ్డులను ఏర్పా టు చేసి ప్రతి రోజూ ఉదయం, సాయం త్రం వేళ ల్లో నీటితో తడుపుతున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. బ్యాగ్‌ల్లో మొల కెత్తని వాటిని గుర్తించి రెండో దశ కింద విత్తనాలు వేసి వాటిని సంరక్షిస్తున్నారు. ఇందుకోసం ఉపాధి హామీ కూలీలను వినియోగిస్తున్నారు. నర్సరీల నిర్వహణ వల్ల ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరికీ వంద దినాల పని కల్పించాలని ప్రభు త్వం సంకల్పించింది. ఇందులో భాగంగానే ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగియడంతో ఇప్పుడు కూలీలు నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రోడ్ల పక్కన మొక్కలు నాటడం, నాటిన మొక్కలను సంరక్షించడం, నీటిని పోయ డం వంటి పనులకు



ఉపయోగించుకుంటున్నా రు. మండలంలోని అక్కాపూర్, చిట్యాల్, వెంగ్వాపేట్, లంగ్డాపూర్, తల్వేద, మేడిపెల్లి, నీలాయి పేట్, రత్నాపూర్‌కాండ్లీ, ముజ్గి, భాగ్యనగర్, న్యూపోచంపాడ్, తదితర గ్రామాల్లో జోరుగా ఉపాధి కూలీలకు నర్సరీల ద్వారా ఉపాధి లభి స్తున్నది. ప్రతి రోజూ అధికారులు నర్సరీలను పరిశీలించి మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు, సలహాలు అందిస్తున్నారు. నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేశాం. విత్తనాలు నాటడంతో మొక్కలు ఇప్పుడిప్పుడే మొలకె త్తుతున్నా యి. రాను న్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రీన్ షెడ్లను ఏర్పాటు చేయిస్తున్నాం. ఉపాధి హామీ కూలీలకు నర్సరీల వల్ల ఉపాధి కల్పిస్తున్నాం. నాటిన మొక్కల్లో 80 శాతం మొలకెత్తేలా చర్యలు తీసుకుంటున్నాం.

# విత్తనాలు కొంటేనే ఎరువులు

పెద్దపల్లి: సాధారణంగా ఒక వినియోగదారుడు తన అవసరానికి ఏం కావాలో వాటినే దుకాణాల్లో కొనుగోలు చేస్తారు. విక్రయదారులు వినియోగదారుని కోరిక మేరకు ఆ వస్తువు ఉంటే ఇవ్వాలి లేదంటే ఇవ్వొద్దు. అయితే ఈ కనీస నిబంధనలను మంథనిలోని ఖానాపూర్ గ్రామంలోని ప్రయివేటు ఎరువులు, విత్తనాల టోకు, చిల్లర వర్తకులు పాటించడం లేదు. ఒక రైతు తనకు కావాల్సిన యూరియా తీసుకోవాలంటే అదనంగా విత్తనాల ప్యాకెట్లు, పురుగుమందు డబ్బాలు కూడా తీసుకోవాలని బలవంతంగా అంటగడుతున్నారు. ఆ వ్యాపారులూ సిండికేట్ కావడంతో ఏం చేయలేక సదరు రైతులు అవసరం లేకు న్నా యూరియా బస్తాతో పాటు అవసరం లేనివి కూడా తీసుకోవాల్సి వచ్చింది. ఇప్పటికే 24 గంటల విద్యుత్తు అరకొరగా సరఫరా అవుతున్న క్రమంలో పంటలు ఎండిపోతున్నాయని బాధపడుతున్న రైతులను మరింత ఇబ్బందికి గురిచేసేలా సదరు వ్యాపారులు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఆదిరెడ్డితో ప్రస్తావించగా నిబంధనల ప్రకారం రైతులు కోరిన ఎరువులు, విత్తనాలను మాత్రమే వ్యాపారులు విక్రయించాల్సి ఉంటుంది. బలవంతంగా అదనంగా ఎరువులు, విత్తనా



ల ప్యాకెట్లు వ్యాపారులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. సదరు రైతు వ్యాపారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుం టాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీలలోనే కొనుగోలు చేస్తే ఇలాంటి సమస్యలుండవు. కాళేశ్వరం ప్రాజెక్టు వెనుక జలాల వరద ఉద్ధృతి మూలంగా నాకున్న 5 ఎకరాల్లో వరి పంటతో పాటు మోటార్లు కొట్టుకుపోయాయి. ఒక్క రూపాయి నష్టపరిహారం రాలేదు.

# పోడు పోరుకు చరమగీతం పడుతుందా?



అశ్వారావుపేట: నిత్య వివాదంలా మారిన పోడు పోరుకు ఇకనైనా చరమగీతం పడుతుందా అని ఆదివాసీలు కళ్లలో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. 2010లో అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెంలో, 2020లో ములకలపల్లి మాదారంలో గిరిజనులు– అటవీ అధికారులకు తీవ్రస్థాయిలో జరిగిన ఘర్షణ చోటుచేసుకున్నాయి. గత ఏడాది నవంబరులో చంద్రుగొండ మండలం ఎర్రబోడులో అటవీ అధికారి చలమల శ్రీనివాసరావు హత్యోదంతంతో ఈ సమస్య రాష్ట్రవ్యాప్త చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చేపట్టే ఉపశమన చర్యలు నామమాత్రంగా మిగులుతూ ఘర్షణలు ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఫిబ్రవరి ఆఖరుకు హక్కుపత్రాలు పంపిణీ చేయనున్నట్లు

చేసిన ప్రకటనతో గిరిజనుల్లో కొత్త ఆశలు చిగురించాయి. పోడుపోరుకు చరమగీతం పాడుతామంటూ 2021లో ప్రభుత్వం పోడు సాగుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వచ్చిన దరఖాస్తులు, పోడు భూములపై అయిదు నెలల క్రితం సర్వే, గ్రామసభల్లో చర్చలు నిర్వహించారు. గిరిజనుల నుంచి తీసుకున్న పోడు భూముల్లోనూ సర్వే చేయాలని గిరిజనులు, అలా కుదరదంటూ అటవీ అధికారుల వాదాల నడుమ అధికారులు ఏదో రీతిలో సర్వేని మమ అనిపించారు. వచ్చిన దరఖాస్తుల్లో 25శాతం గ్రామసభల్లో తిరస్కరణకు గురవడంతో గిరిజనుల్లో తమ భూమి పోతుందన్న అనుమానాలున్నాయి. 2012లో భద్రాద్రి జిల్లాలో 24,450 మందికి 86,709 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 6,143 మందికి 17861 ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చారు. గ్రామస్థాయిలో అత్యధిక దరఖాస్తులు ఆమోదం పొందినా, గ్రామసభల్లో సిఫారసు చేసిన వాటిలో మూడొంతులు దరఖాస్తులు జిల్లా స్థాయిలో తిరస్కరణకు గురైనట్టు సమాచారం. దీంతో గిరిజనుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

# వాయు కాలుష్యమే కారణం

## ప్రపంచ మరణాలపై నిపుణుల నివేదిక

### ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

### పసిపిల్లల పరిస్థితి మరింత దయనీయం

పాట్నా : దేశంలోని పలు ప్రాంతాలలో వీస్తున్న వడగాలుల కారణంగా వాయు కాలుష్యం పెరుగుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖాట్మండుకు చెందిన నిపుణుల బృందం నిర్వహించిన అధ్య యనం ప్రకారం ప్రపంచంలోని మరణాలకు కోవిడ్ కంటే వా యు కాలుష్యమే ఎక్కువ కారణమవుతోంది. భారత్‌లోనే కాకుండా పలు దేశాలలో కూడా ఇదే పరిస్థితి కన్పిస్తోంది. బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌తో పాటు దేశంలోని కొన్ని ప్రాంతాలలో వీస్తున్న వడగాలు లు...దాని ద్వారా పెరుగుతున్న వాయు కాలుష్యం నిరుపేదలు, కార్మికు లకు ప్రాణసంకటంగా మారుతోంది. ముఖ్యంగా నెలలు నిండని పసిపి ల్లలు శ్వాసకోశ సమస్యలతో విలవిల్లాడుతున్నారు. వీటితో పాటు గుండె జబ్బులు, ఇతర అనారోగ్యాలతో దినదినగండంగా కాలం గడుపుతున్నారు. ముఖ్యంగా నిరుపేదలే ఎక్కువగా వీటి బారిన పడుతున్నారని నిపుణుల అధ్యయన నివేదిక తెలిపింది. 'ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకూ కోవిడ్‌తో మరణించిన వారి కంటే వాయు కాలుష్యంతో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యే ఎక్కువగా ఉంది' అని వాయు నాణ్యతా నిపుణుడు డాక్టర్ భూపేష్ అధికారి చెప్పారు. అయినప్పటికీ వాయు కాలుష్యం విషయంలో మనమేమీ చేయలేకపోతున్నామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన గాలి నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. 'మన ప్రాంతంలో వాయు కాలుష్యానికి కారణమేమిటో, దానిని ఎలా నివారించాలో



మనకు తెలుసు. స్వచ్ఛమైన గాలి కోసం మనం ప్రభుత్వంతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయాల్సి ఉంది' అని భూపేష్ వివరించారు. అడవులలో ఏర్పడుతున్న అగ్ని ప్రమాదాలు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయని నివేదిక తెలిపింది. వాతావరణ మార్పులు, నివాస ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలను తగలబెట్టడం కూడా కాలుష్య కారకాలు అవుతున్నాయి. ఈ కాలుష్యం జీవవైవిధ్యం పైన ప్రతికూల ప్రభావం చూపుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మంచు పర్వతాలు ఆందోళన కలిగించే స్థాయిలో కరిగిపోతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ రెండు డిగ్రీలు పెరిగితే యాభై శాతం మంచు పర్వతాలు కనుమ రుగవుతాయి. ఫలితంగా నదీ ప్రవాహాలపై ప్రభావం పడుతుంది. స్వచ్ఛమైన నీటికి సంబంధించిన జీవవైవిధ్యం, వ్యవసాయం, తాగునీరు, ఇతర మానవ అవసరాల విషయంలో కూడా తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయి. వాయు నాణ్యత పడిపోవడంపై నిపుణుల నివేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలు

పెద్దపల్లి : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 'కోత'లు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆయా కేంద్రాల ద్వారా రైతులు ప్రతి సీజన్‌లో దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో పాటించాల్సిన నిబంధనలను కేంద్రాల నిర్వాహకులు పాటించకుండా రైస్‌మిల్లర్లతో కలిసి దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో క్వింటాలు ధాన్యానికి 4 నుంచి 6 కిలోల వరకు తరుగు పేరిట కోతలు విధిస్తున్నారు. ఈ యాసంగిలో జిల్లాలో 1,99,451 ఎకరాల్లో రైతులు వరి పంటను పండించారు. తద్వారా 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో తిండి అవసరాలకు, విత్తనోత్పత్తికి 50వేల టన్నులు పోతాయని మిగతా 4 లక్షల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ డాక్టర్ సంగీతసత్యనారాయణ, అదనపు కలెక్టర్ వీ లక్ష్మీనారాయణ లక్ష్యం విధించారు. గత పది రోజుల నుంచి వరి కోతలు మొదలయ్యాయి. వేసవి కావడంతో వరి కోతలు వేగంగా జరుగుతున్నాయి. ధాన్యాన్ని ఆరబోసిన తర్వాతనే కేంద్రాలకు తీసుకవెళుతున్నారు. గత రెండు రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరాన్ని బట్టి ఇంకా అదనంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు మద్దతు ధరలు దక్కే విధంగా ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తే, ఆయా కేంద్రాల నిర్వాహకులు ప్రతి సీజన్‌లో తరుగు పేరిట కోతలు విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను పాటించడం లేదనే విమర్శలున్నాయి. రైతులు వరి పంట కోసి మరోసారి శుభ్రంగా తూర్పార పట్టి ఆరబెట్టిన తర్వాత వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు ఆ ధాన్యాన్ని పరిశీలిస్తారు. 16 నుంచి 17 శాతం వరకు తేమ ఉండి, తాలు, మట్టిపెళ్లలు, ఇతరత్రా చెత్తాచెదారం లేని ధాన్యానికి కనీస



నాణ్యత(ఎఫ్ఏక్యూ) పర్మిట్‌తో పాటు టోకెన్ జారీ చేస్తారు. ఆ మేరకు రైతుల ధాన్యాన్ని కేంద్రం నిర్వాహకులు తూకం వేయాల్సి ఉంటుంది. తూకం వేసిన తర్వాత వెంటనే టాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కేంద్రాల నిర్వాహకులు అవేమి పట్టించుకోవడం లేదు. కేవలం ఒక చిట్టి మీద మాత్రమే తూకం వేసిన ధాన్యం వివరాలను తాత్కాలికంగా రాసి ఇస్తున్నారు. కొంతమంది రైతులకు సంబంధించిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసిన తర్వాత ఆ కేంద్రానికి కేటాయించిన రైస్‌మిల్‌కు ఆ ధాన్యాన్ని పంపిస్తుంటారు. అక్కడ ఆ ధాన్యాన్ని పరిశీలించి మిల్లర్లు కోతలు విధిస్తున్నారు. ఆ మేరకు కేంద్రం నిర్వాహకులు రైతులు ఇచ్చిన ధాన్యంలో కోతలు విధించి పేమెంట్ కోసం ట్యాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీలు ఇస్తున్నారు. రైస్‌మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కయి క్వింటాలుకు 4 నుంచి 6 కిలోల వరకు తరుగు తీసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ తంతు అంతా ఎక్కువగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే కేంద్రాల్లోనే జరుగుతుండడం గమనార్హం. గత ఏడాదిన్నర కాలంగా వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కోతలు విధిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# 'ఉపాధి' పనులు ముమ్మరంగా చేపట్టాలి



నల్లగొండ, : మహాత్మాగాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామాల్లో ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారుల ను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, ఎంపీవోలు, ఏపీవోలతో సమావేశం నిర్వహించారు. మండలాల్లో కూలీల మొబిలైజేషన, కంపోస్ట్ తయారీ, వైకుంఠధామాల నిర్మాణం, తెలంగాణ క్రీడా ప్రగ తి ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనం, బృహత పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, నర్సరీలు తదితర పనులను సమీక్షించా రు. ఉపాధి హామీ ద్వారా కూలీలకు పనులు కల్పించి పను లు విస్తృత స్థాయిలో ఉధృతం చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలకు సంబంధించిన సమగ్ర వివరాల జాబితా ప్రతి గ్రామ పంచాయతీల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. గతంలో ఉపాధి పనుల్లో పాల్గొని ప్రస్తుతం పని మానేసిన వారి జాబితా రూపొందించి వారు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా పనులు కల్పించాలని కోరిన వారి జాబితా తయారు చేసి వారిని పనికి హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన పనులు గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, మస్టర్ మానిటరింగ్, పేమెంట్స్ వంటివి అధికారులు లక్ష్యం ఉం చుకొని పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పంపే నివేదికలకు పొంతన ఉండడంలేదన్నారు. పది మందిని యూనిట్‌గా తీసుకుని, వారికి గుర్తించిన పనికి సంబంధించిన మార్కింగ్ చేసి గిట్టుబాటు కూలి అధికంగా కల్పించేలా పనులు జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నర్సరీల్లో జూన వరకు మొక్కలు ఏపు గా ఎదిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే సీజన వరకు మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత పల్లె ప్రకృతి వనాలను ఎప్పటికప్పుడు సందర్శించాలని కోరారు. గ్రామాల్లో దీర్ఘకాలికంగా పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులను మందలించారు. ఇకనుంచి ఏ పనులు పెండింగ్‌లో ఉంచకూడదని, అందుకోసం అధికారుల బృందం తనతో పాటు నియోజకవర్గాల చొప్పున తనిఖీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, డీఆర్‌డీవో కాళిందిని, జిల్లా పరిషత సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధనరెడ్డి పాల్గొన్నారు

## హైదరాబాద్ లోనూ లేఆఫ్‌లు..

# ఆందోళనలో ఐటీ రంగం!


హైదరాబాద్ :ఆర్థిక మాంద్యం, అనిశ్చితి భయంతో పలు దిగ్గజ కంపెనీలు సైతం తమ సిబ్బందిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను తీసివేశాయి. ఇప్పుడు ఆ లేఆఫ్స్ కల్చర్ హైదరాబాద్ కూ పాకింది. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే దాదాపు 15 వేల కొలువులు ఊడినట్టు తెలుస్తోంది. వచ్చే ఆర్నెల్లలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కు ప్రపంచవ్యాప్తంగా 2.20 లక్షల మంది ఉ ద్యోగులున్నారు. వీరిలో 18 వేల మంది ఉద్యోగులుండగా.. 13 వేల మంది సైబరాబాద్, బెంగళూరుల్లోని మైక్రోసాఫ్ట్ ఆర్అండ్‌డీ, బిజినెస్ డెవల్‌పమెంట్ సెంటర్లలో పనిచేస్తున్నారు. జనవరిలో ఈ సంస్థ లేఆఫ్ లను ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా సహా పలు దేశాల్లోనూ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు స్వస్తి పలకాల్సి వచ్చింది. కొన్ని రోజుల క్రితం సైబరాబాద్ క్యాంప్‌సలోని 600 మంది ఉద్యోగులపై



వేటు పడింది. త్వరలో ఇది మరింత మంది ఉద్యోగులపై ప్రభావం చూపించనున్నట్టు తెలుస్తోంది. పరిశోధన, అభివృద్ధి, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో లేఆఫ్ లు ఎక్కువగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. అమెజాన్‌కు అమెరికా తర్వాత అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉ ంది. ఇక్కడ 9 వేల మంది పనిచేస్తుండగా.. వారిలో 1,200 మందిని ఆ సంస్థ తీసివేయడం ఆందోళనకరంగా మారింది.

# ఈత సరదా.. కారాదు విషాదం

జగిత్యాల : ఎండకాలం వచ్చేసింది. మునుపటిలా కాకుండా ప్రస్తుతం నట్టెండ కాలంలోనూ చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండల్లా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటివైపు పరుగులు పెడుతున్నారు. ఈతలు కొడుతూ కేరింతలు కొడుతున్నారు. వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, ఈత నేర్చుకోవడాని కి మరి కొందరు, సరదాగా గడిపేందుకు ఇంకొందరు.. నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు. ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాతనైతే విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారితీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే.. చీకట్లోకి నెట్టివేస్తున్నది. నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు.. అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. నీటి విషయంలో అవగాహన లేకపోవడం, తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక, ఈత రాకున్నా నీటిలోకి దిగడం, ప్రవాహ నీటిలో ఈత కొట్టడం, చెరువులు, బావులు, కాలువల్లో



ఈత పేరుతో ప్రయోగాలు చేయడం, చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటివి జరగకుండా ఉ ండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

# బిడ్డను బడికి పంపే ముందు..

రమ్య కూతురు స్వప్నకు మూడేళ్లు. తను ఈ ఏడాది స్కూలుకు పంపిం చాలని రమ్య సిద్ధమవుతోంది. 'స్పష్టంగా మాటలే రాని పిల్ల వేగంగా అక్షరాలు నేర్చుకోగలదా?' అని తెగ ఆందోళన పడుతోంది. 'అనవసర భయాలు పెట్టుకోవద్దు. ముందు స్కూలుకు పంపించు. అన్నీ అక్కడే నేర్చుకుంటుంది' అని రమ్య భర్త పదేపదే రమ్యపై కేకలు వేస్తున్నాడు. ఈ బాధ, ఆందోళన రమ్య ఒక్కదానిదే కాదు, మొట్టమొదటిసారి పిల్లలను స్కూలుకు పంపే చాలామంది తల్లిదండ్రులది. స్కూలుకు పంపే ముందే పిల్లలకు అక్షరాలపై అవగాహన కల్పిస్తే వారు తొందరగా స్కూల్లో రాణిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ చిన్నారుల్లో అక్షరాల పట్ల అవగాహన రావటానికి ఇంట్లోనే చిన్న చిన్న పనులు చేస్తే సరిపోతుంది. శబ్దాలను గుర్తించడం, కొంతమంది పిల్లలు గడగడ మాట్లాడుతూ మధ్యమధ్యలో కొన్ని అక్షరాలను తప్పుగా పలుకుతుంటా రు. అక్షరాలను గుర్తించడంలో వాటి శబ్దాన్ని గుర్తు పెట్టుకోవడం చాలా ముఖ్యం. అందుకని పిల్లలు తప్పుగా పలికే శబ్దాలను గుర్తించి, సరైనవాటిని నేర్పించాలి. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ముద్దుముద్దు



మాటలకు సంబరపడిపోతూ పొరబాట్లను సరిచేయరు. పెద్దాయ్యక వాళ్లే నేర్చుకుంటారులే అనుకుంటారు. కాని చిన్నదైనా, పెద్దదైనా తప్పు జరిగినప్పుడే ఆ పొరబాటు గుర్తించే లక్షణం పిల్లలకు చెప్పాలి. అలా చేస్తే ఆడుతూ, పాడుతూ, మాట్లాడుతూనే అక్షరాలపై పిల్లలు అవగాహన పెంచుకుంటారు.

# నేటి తరానికి నాటి చరిత్ర ప్రచారం..

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశ ప్రజల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఉద్యమ స్ఫూర్తి ఎవరూ మరిచిపోలేనిది. అప్పుడు చాలా మంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పాల్గొన్నారు. అటువంటి నాయకుల మీద కొంతమంది అధికార నాయకులు బురదచిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ రూప్ రేఖా వర్మ ప్రజలకు చరిత్ర గురించి చెప్పాలనుకున్నారు. ఆనాటి ఘటనలు కరపత్రాల రూపంలో ప్రచురించి వీధుల్లో తిరుగుతూ పంచుతున్నారు. 77 ఏళ్ల వయసులో ఉండి కూడా 'చరిత్రను ఎవరూ మరిచిపోకూడదు. ఆనాటి నిజ చరిత్రను మరోసారి గుర్తు చేసుకుందాం' అనే నినాదంతో ఆమె ముందుకు వెళుతున్నారు. ప్రొఫెసర్ రూప్ రేఖా వర్మ ఒక స్త్రీవాది. స్త్రీల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. లక్నో విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా, డిపార్ట్‌మెంట్ హెడ్‌గా కూడా పనిచేశారు. స్వాతంత్ర్య కాలం నాటి పరిస్థితులను, పోరాటాల చరిత్రను అధ్యయనం చేసి 48 పరిశోధనా గంథ్రాలను వెలువరించారు. ఆమె అలీఘర్ ముస్లిం విశ్వద్యాలయం, మహిళా సమాఖ్య భత్‌ఖండే సంగీత విశ్వవిద్యాలయం, సోషల్ వెల్ఫేర్ బోర్డుతో సహా వివిధ విద్యా కమిటీలలో పని చేశారు. లక్నో యూనివర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉమెన్స్ స్టడీస్‌ను ఆమె ఆధ్వర్యంలోనే స్థాపించారు. రిటైర్ అయిన తర్వాత ఆమె మహిళలపై హింస, మతపరమైన హింసకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఈ కృషికి గానూ ఆమె 'కమ్యూనల్ హార్మోనీ, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని పొందారు. గృహహింస, ఆఫీసులలో వేధింపులకు గురవుతున్న ఎంతో మంది మహిళలకు ఆమె అండగా నిలిచారు.

# అటకెక్కిన పాడి గేదెల పంపిణీ పథకం

హనుమకొండ,: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాడి గేదెల పంపిణీ పథకం అటకెక్కింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆశించిన పాడి రైతులకు చివరకు నిరాశే మిగిలింది. కొంత మందికి మాత్రమే సబ్సిడీపై పాడిగేదెలను అందచేసి మిగతా వారికి మొండి చేయిచూపారు. పాడి గేదెల కోసం డీడీలు కట్టి కూడా పడిగాపులు పడుతున్నారు. మరో వైపు కొత్త డీడీలను తీసుకోకపోవడంతో మిగిలిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతులకు రూ.800 కోట్ల వ్య యంతో 2లక్షల గెదేలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. పాల ఉత్పత్తి వ్యాపారంలో ఉన్న రైతుల ఆదాయాన్ని ఈ పథకం పెంచుతుందని అందరూ భావించారు. కానీ ఆచరణలోనే పథకం అమ లులో పూర్తిగా విఫలమైంది. ఈ గేదెల పంపిణీ పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు. సబ్సిడీపోను తమ వంతు వాటా మొత్తాన్ని డీడీల ద్వారా చెల్లించారు. 2018 ఆగస్టు 1 నుంచి పాడి గేదెల పంపిణీ పథకం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 5.15 లక్షల వరకు ఆవు లు, పాడిగేదెలు ఉన్నాయి. ఉ మ్మడి వ్యాప్తంగా పాల ఉత్ప త్తి జీవనా ధారంగా బతుకుతున్న వారు 3.50 లక్షల మంది వరకు ఉన్నారు. వరంగల్, జనగామ, మహబూ బాబాద్ జిల్లాలో పాడి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు. హను మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, దామెర, ఆత్మకూరు మండలాల్లో కూడా పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉ న్నారు. ముఖ్యంగా మొదటి నుంచి వర్షాధార ప్రాంతమైన జనగామ జిల్లాలోని చాలామంది రైతులు పాల ఉత్పత్తిని ఉ పాధిగా మలచుకొని జీవిస్తున్నారు. జిల్లా కేంద్రాలకు సమీపంలోని పాడి రైతులు పాలను నేరుగా హోటళ్లకు, గృహాలకు సరఫరా చేస్తున్నారు. దూర ప్రాంతాల్లోని రైతు లు సంఘాలకు పోస్తున్నారు. ఇంటింటికీ తిరిగి పాలు పోస్తే సంఘాలకు పోసినదానికన్నా ఎక్కువ లాభం ఉంటుంది. ఈ నేపథ్యం లో పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాడి రైతుల ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటును అందిచేందుకు ప్రభుత్వం ఈ పాడి గేదెల పంపి ణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో పాడి గేదె కొనుగోలుకు సుమారు రూ. 80వేలు ఖర్చ వుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 75 శాతం రాయితీ ఇవ్వగా మిగతా రూ.20వేలను లబ్ధిదా రుడు తనవాటాగా ముందుగా నే డీడీ తీసి ఇవ్వాలి. మిగిలిన రైతులకు 50 శాతం రాయితీ ఉండగా రూ.40వేలను ముం దుగానే చెల్లించాలి. అనంత రం పశు సంవర్ధకశాఖ అధికా రులు లబ్ధిదారులను వివిధ రాష్ట్రాలకు తీసుకువెళ్లి వారు ఎంపిక చేసుకున్న గేదెలు లేదా ఆవులను తీసుకొని వస్తారు. ఈ పథకం కింద 82,472 మంది లబ్ధిదారుల గుర్తించారు. వారి చేత డీడీలు కట్టించారు. ఇందులో సగం మందికి కూడా గేదెలను పంపిణీ చేయ లేదు. వీరంతా పశు సంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరు గుతున్నారు. ఈ పథకం కింద సంఘాల్లో సభ్యులైనవారిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించారు. సభ్యులుకానివారు, ఇంటింటికి తిరిగి పాలు అమ్ముకునేవారిని గుర్తించకపోవ డంతో వారు నిరాశకు గురయ్యారు. ఒకటి రెండు పాడి గేదెలు, ఆవులను పెంచుకొని ఇంటింటికీ తిరిగి అమ్ముకునే తమను విస్మరించడం ఏ మాత్రం తగదని వారంటున్నారు. ఈపథకం కింద తమను కూడా ఆదుకోవాలని కోరు తున్నారు. గతంలో పథకం కింద అర్హులైనవారి నుంచి డీడీలు తీసుకున్న అదికారులు, అర్హులైన కొత్తవారి నుంచి డీడీలను స్వీకరిం చడం లేదు. పాతవారే చాలామంది మిగిలి ఉ ండడంతో కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి అధికారులు సుముఖత వ్యక్తం చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. పాడి గేదల పథకం అమలులో ఇబ్బం దులు ఎదురవ టం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు



కాకపోవడానికి కారణంగా చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల గేదెలు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక సరైన పాలదిగుబడిని ఇవ్వటం లేదు. ఈనేపథ్యంలో స్థాని కంగానే పాడి గేదెలను కొనుగోలు చేసేలా అనుమతిం చాన్న లబ్ధిదారుల విన్నపా న్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువ చ్చిన వాటిల్లో వయసు మీరినవి, నాణ్యతమైన సంతతి కానివి తక్కువ పాలఉత్పత్తి సామర్థ్యం కలిగినవి కూడా తీసుకువచ్చారనే విమర్శలున్నా యి. స్థానిక జాతి గేదెలు ఇక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం, మందలో తోలిన ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం పచ్చిమేత పుష్కలంగా లభిస్తున్నది. కనుక రాయితీపై పాడిగేదెలను ఎక్కువ మందికి ఇవ్వాలని, ముఖ్యంగా సంఘాల్లో లేనివారికీ పథకం వర్తింప చేయాలని పాడిగేదెల పెంపకందారులు కోరుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**